
వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, డిసెంబరు 11, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మీ మతంలో జరిగితే ఇలాగే స్పందిస్తారా?: జగన్‌పై పవన్ కల్యాణ్ ఫైర్



తిరుమల పరకామణిలో జరిగిన చోరీని చిన్న దొంగతనం అని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఇదే ఘటన మీ మతంలో జరిగి ఉంటే మీరు ఇలాగే స్పందించేవారా?" అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, భారత రాజ్యాంగం అన్ని మతాలకు సమానంగా వర్తిస్తుందని ఉద్ఘాటించారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా.. హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండవనని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో తిరుమలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఆ అక్రమాలన్నీ ఇప్పుడు బయటపడుతున్నాయని అన్నారు.



## గజం భూమి 350కే ఇస్తారా?

**బంజారాహిల్స్ భూముల క్రమబద్ధీకరణపై హైకోర్టు**

**సామాన్యులకు కూడా ఇదే రేట్లు వర్తిస్తున్నాయా అని ప్రశ్న**

**జీవో-56లో స్పష్టమైన లోపాలు ఉన్నట్లు కోర్టు వ్యాఖ్య.**

హైదరాబాద్: ఖరీదైన బంజారాహిల్స్ ప్రాంతంలో గజానికి కేవలం రూ.350, రూ.2,500 ధరకే భూములను క్రమబద్ధీకరించడం ఎంత వరకు న్యాయసమ్మతమో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని హైకోర్టు ప్రశ్నించింది. మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు కుమారుడు వెంకటేశ్వర్‌రావు, కూతురు గద్వాల విజయ లక్ష్మికి ఈ రేట్లతో లబ్ధి చేకూర్చడం పై కోర్టు గట్టిగా స్పందించింది. సామాన్య పౌరులకు కూడా ఇదే ధరలు

(మిగతా 2వ పేజీలో)

# ఓయూ అభివృద్ధికి వెయ్యి కోట్లు

**వర్సిటీ నియామకాలపై రాజకీయ జోక్యం అసలు ఉండదని సీఎం స్పష్టం**

**పేదలకు ఆధునిక, నైపుణ్యవంతమైన విద్యనే ప్రభుత్వ ధ్యేయం**

**తనకు విదేశీ భాష రాకపోయినా పేదల మనసు చదవడం వచ్చని రేవంత్ వ్యాఖ్య**

**యువత రాజకీయాలకు దూరంగా ఉండి నైపుణ్యాలతో ఎదగాలని సూచన**

**యంగ్ ఇండియా నైపుణ్య, క్రీడా విశ్వవిద్యాలయాల ద్వారా యువశక్తికి కొత్త దారి**

**ఓయూ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ కొత్త హాస్టళ్లు, గ్రంథాలయం, పరిశోధన కేంద్రాలు**



హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వెయ్యి కోట్ల రూపాయల నిధుల మంజూరు పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా వీసీ కుమార్‌కు అందజేశారు. ఓయూకు చారిత్రాత్మకమైన రోజు ఇదని సభలో ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర నియామకాలు ఇకపై రాజకీయాలకు అతీతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎవరైతే పైరవీలు చేస్తారో వారిని ఏమాత్రం ఉపేక్షించబోమని, ఈ ప్రక్రియలో ప్రభుత్వ జోక్యం కూడా ఉండబోదని స్పష్టంచేశారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన విశేష గౌరవం ఓయూదేనని సీఎం గుర్తుచేశారు. ఎన్నో ఉద్యమకారులు, మేధావులు ఇక్కడి నేల నుంచి వెలిగి దేశానికి సేవ చేశారని అన్నారు. అయితే గత పదేళ్లుగా వర్సిటీ అభివృద్ధి నిలిచిపోయిందని వ్యాఖ్యానించారు. ఇప్పుడు తిరిగి వర్సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలని సంకల్పించారు.

### పేదల విద్యే మా ధ్యేయం

"భూమి లేకపోవడమే పేదరికం కాదుబీ చదువు లేకపోవడమే నిజమైన వెనుకబాటుతనం" అని సీఎం అన్నారు. డబ్బున్నవారు విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న నేపథ్యంలో, ఆ అవకాశాలు పేదలకు కూడా అందేందుకు ఓయూలో ఆధునిక, నైపుణ్యవంతమైన విద్య అందించాల్సిన అవసరాన్ని వివరించారు. "ఆంగ్ల భాష కమ్యూనికేషన్ మాత్రమే, జ్ఞానం కాదు. చైనీయులు ఇంగ్లీష్ మాట్లాడకపోయినా

(మిగతా 2వ పేజీలో)



## ఫిబ్రవరిలో ఆటో కార్మికుల మహాధర్నాకు కేటీఆర్ పిలుపు

**ఆటో కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ తీవ్ర విమర్శ.**

**సంక్షేమ మండలి కోసం ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహణ.**

**రెండు సంవత్సరాల బకాయి వెయ్యి ఐదు వందల అరవై కోట్లు తక్షణ చెల్లింపు డిమాండ్.**

**ఐదు వేల ఆటో డ్రైవర్లకు ఐదు లక్షల ప్రమాద బీమా కార్డుల పంపిణీ.**

**అసంఘటిత రంగ కార్మికులకు కేసీఆర్ చేస్తున్న సేవలను కేటీఆర్ ప్రశంస.**

సిరిసిల్ల: ఆటో కార్మికులతో కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు మండిపడ్డారు. ఎన్నికల ప్రకటనలో ఇచ్చిన మాట మేరకు ఆటో కార్మికుల సంక్షేమ మండలి ఏర్పాటుకు ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఆటో డ్రైవర్లకు నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, రెండు సంవత్సరాలుగా

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**గురువారం 189 మండలాల్లో 3,800 గ్రామ పంచాయతీలకు పోలింగ్**

**పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం**

**భద్రత కోసం 50 వేల మందికి పైగా పోలీసుల మోహరింపు**

**మూడు వేలకు పైగా కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ**




తెలంగాణలో రేపు (డిసెంబరు 11) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని ఆమె వెల్లడించారు. మొదటి విడతలో భాగంగా 189 మండలాల పరిధిలోని 3,800 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డులకు పోలింగ్ జరగనుంది. మొత్తం 56 లక్షల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 37,562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై, ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతారు. ఈ ఎన్నికల్లో 395 గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ పదవుల కోసం 12,960 మంది, వార్డు సభ్యుల కోసం 65,455 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా 50 వేల మందికి పైగా పోలీసులను మోహరించినట్లు డీజీపీ బి. శివధర్ రెడ్డి తెలిపారు. 3,000కు పైగా గ్రామ పంచాయతీలలో

(మిగతా 2వ పేజీలో)



## ఇండిగోపై డీజీసీఏ ప్రత్యేక నిఘా... పర్యవేక్షణకు 8 మందితో బృందం

**తీవ్ర సంక్షోభం నేపథ్యంలో డీజీసీఏ కీలక నిర్ణయం**

**సంస్థ విమాన సర్వీసులపై 10 శాతం కోత విధించిన కేంద్రం**

**డిసెంబర్ 9 నుంచే కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయన్న ఇండిగో సీఈఓ**

**కొత్త నిబంధనలతో పైలట్ల కొరతే సంక్షోభానికి కారణం**

# లోక్‌సభలో రాహుల్ X అమిత్‌షా

**ఓట్ల చోరీపై రాహుల్ నేరుగా చర్చకు సవాల్**

**ఎన్నికల సంఘం సహకారంతోనే దొంగతనం జరుగుతోందని ఆరోపణ**

**హరియాణాలో ఓట్ల చోరీకి ఆధారాలు ఉన్నాయని రాహుల్ వ్యాఖ్య**

**కమిషనర్ ఎంపికలో సీజేఐని తప్పించిన ఉద్దేశం ఏమిటని ప్రశ్న**

**సర్ పేరుతో ప్రజలను వేధిస్తున్నారని తృణమూల్ విమర్శ**

**బ్యాలెట్ విధానం తిరిగి తీసుకురావాలంటూ విపక్షాల డిమాండ్**

**ఈవీఎం ఆరోపణలు అబద్ధమని బీజేపీ ప్రతివాదం**



## ఇండియా-పాక్ యుద్ధం నేనే ఆపా: ట్రంప్

**ఇండో-పాక్ ఘర్షణను తానే నివారించానని వాదన**

**8 యుద్ధాలు ఆపానని తాజా వ్యాఖ్యలు**

**వలసలపై కఠిన చర్యలే తన గొప్పతనమని స్పష్టం**



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ తన శైలిలోనే గొప్పతనాన్ని చాటుకున్నారు. భారత%-%పాక్ మధ్య యుద్ధం సమీపించినప్పుడు దానిని తానే చతికిలపరిచానని మరోసారి పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ఆయన నోట వినిపించడం ఇది 70వ సారిగా మారడం విశేషమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పెన్సిల్వేనియాలో మౌంట్ పోకోనోలో జరిగిన సభలో ట్రంప్ తన మద్దతుదారుల ముందు మాట్లాడుతుంటే యుద్ధాల జాబితానే చదివేశారు. గత పది నెలల్లో ఎనిమిది దేశాల ఘర్షణలను తానే ఆపానని ఆయన ఖచ్చితంగా చెప్పుకొచ్చారు. కొసావో, సెర్బియా, ఇండో%-%పాక్, ఇజ్రాయెల్, ఇరాన్, ఈజిప్ట్, ఇథియోపియా, ఆర్మేనియా, అజర్ బైజాన్ వంటి దేశాల మధ్య పరిస్థితులు కూడా తన జోక్యంతో శాంతించాయని తెలిపారు. అదే కాక ఇంకా కంబోడియా, థాయ్‌లాండ్ ప్రస్తుతం ఎదురెదురుగా నిలబడ్డాయనీ, రేపే ఆ దేశాధినేతలకు కాల్ చేయబోతున్నాననీ వ్యాఖ్యానించారు. ఇలాంటి ప్రకటనలు చేయగలిగేది తానేనని, అమెరికా చరిత్రలో తనలాంటి అధ్యక్షుడు లేడని చెప్పుకొంటూ సభలో

(మిగతా 2వ పేజీలో)

# హైదరాబాద్ చేరనున్న అర్జెంటీనా సూపర్‌స్టార్

**ఫలక్‌నుమా ప్యాలెస్‌లో విలాసవంతమైన బస**

**ఉప్పల్‌లో సీఎం రేవంత్‌తో ఫ్రెండ్లీ మ్యాచ్**

**మెస్సీ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**

**ప్యాలెస్ ప్రాంగణం మళ్లీ అంతర్జాతీయ దృష్టిలోకి**




హైదరాబాద్ : హైదరాబాద్ పర్యటనకు సిద్ధమైన అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఈసారి నగరానికి ప్రత్యేక రుచిని తీసుకొస్తున్నారు. పాతబస్తీలోని ఘనకీర్తిని మోసుకొచ్చే ఫలక్‌నుమా ప్యాలెస్ ఆయనకు నిలయమవుతోంది. 1894లో నిజాం నిర్మించిన ఈ మహారాజకీయం 2010లో తాజ్ ఫలక్‌నుమాగా రూపాంతరం చెందింది. అందులోనే మెస్సీ బస చేయనున్నారన్న వార్త అభిమానుల్లో భారీ ఉత్సాహం రేపుతోంది. శనివారం శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న వెంటనే మెస్సీ, ఆయన బృందం నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు తరలించబడతారు. అక్కడి నుంచే ఉప్పల్ స్టేడియానికి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డితో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనున్నారు. ఆ మ్యాచ్ అనంతరం మళ్లీ ప్యాలెస్‌కే తిరిగి వెళ్లి ఎంపిక చేసిన

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
జనాగ్రహం - జనసేవ
గురువారం, డిసెంబరు 11, 2025

# లోక్‌సభలో రాహుల్ X అమిత్‌షా

**ఓట్ల చోరీపై రాహుల్ నేరుగా చర్చకు సవాల్**

**ఎన్నికల సంఘం సహకారంతోనే దొంగతనం జరుగుతోందని ఆరోపణ**

**హరియాణాలో ఓట్ల చోరీకి ఆధారాలు ఉన్నాయని రాహుల్ వ్యాఖ్య**

**కమిషనర్ ఎంపికలో సీజేఐని తప్పించిన ఉద్దేశం ఏమిటని ప్రశ్న**

**సర్ పేరుతో ప్రజలను వేధిస్తున్నారని తృణమూల్ విమర్శ**

**బ్యాలెట్ విధానం తిరిగి తీసుకురావాలంటూ విపక్షాల డిమాండ్**

**ఈవీఎం ఆరోపణలు అబద్ధమని బీజేపీ ప్రతివాదం**



లోక్‌సభ సమావేశం బుధవారం అత్యంత ఉద్రిక్తంగా మారింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరియు కేంద్ర హోంమంత్రి అమిత్ షాల మధ్య ఓట్ల చోరీ అంశంపై కఠినమైన మాటల పంచాయితీ జరిగింది. ఎన్నికల సంఘం అండతోనే బీజేపీ ఓట్ల దొంగతనం చేస్తోందని రాహుల్ ఆరోపణలు గుప్పించారు. ఈ విషయంపై తనతో నేరుగా చర్చకు రావాలంటే సిద్ధమేనా అని హోంమంత్రిని సవాలు విసిరారు. హరియాణాలో ఓట్ల చోరీ జరిగినట్లు తాను ఇప్పటికే ఆధారాలు చూపించానని, వాటిపై అమిత్ షా ఒక్క మాట కూడా మాట్లాడలేదని పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్లకు ఆకస్మికంగా సంపూర్ణ అధికారాలు ఇచ్చిన నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమిషనర్ల ఎంపిక కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తప్పించారో కూడా రాహుల్ ప్రశ్నించారు. అమిత్ షా ఈ ఆరోపణలను పూర్తిగా తోసిపుచ్చుతూ ప్రతిపక్ష నాయకుడి మాటల ప్రకారం తాను నడుచుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఓట్ల చోరీ జరిగిందనేది అసత్యమని పేర్కొన్నారు. దీనిపై రాహుల్ వెంటనే స్పందిస్తూ అమిత్ షా భయపడి సమాధానాలు తప్పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ బయట మీడియాతో మాట్లాడుతూ రాహుల్‌తాము అడిగిన ప్రశ్నలన్నిటికీ హోంమంత్రి సమాధానం ఇవ్వలేదని, ఎన్నికల వ్యవస్థపై తమ ఆందోళనలను ఉద్దేశపూర్వకంగా ఏదోలా తప్పిస్తున్నారు అని విమర్శించారు. అనంతరం 'ఎక్స్'లో పోస్టు చేసిబీజేపీ నాయకులు వేర్వేరు రాష్ట్రాల్లో బహుళ ఓట్లు వేస్తున్న వీడియోలను కూడా చూపించామని, వాటిపై స్పందన రాలేదని తెలిపారు. ఈ ఘటనలతో పాటు వివిధ పార్టీలు కూడా సభ వెలుపల తమ అభిప్రాయాలు వ్యక్తం చేశాయి. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ శతాబ్ది రాయ్ మాట్లాడుతూ సర్ పేరుతో ప్రజలను వేధిస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటర్ల జాబితా సవరణ ఎందుకు? అని ప్రశ్నించారు. సమాజ్‌వాదీ పార్టీ నేత డింపుల్ యాదవ్‌ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీఎస్ఐఆర్ అనేది దొంగతనంగా తీసుకొస్తున్న ఎన్ఆర్‌సీ అని, మతం ఆధారంగా ఓటు హక్కు తొలగించే ప్రమాదకరమైన ప్రక్రియ జరుగుతోందని పేర్కొన్నారు. అదే సమయంలో బీజేపీ నుంచి కంగనా రనౌత్‌ప్రధాని మోదీ ప్రజల హృదయాలను గెలుచుకున్నారని, ఈవీఎం ఆరోపణలు అసత్యమని చెప్పారు. రవి శంకర్ ప్రసాద్ మాట్లాడుతూబ్యాలెట్ విధానం తెస్తే బూత్ ఆక్రమణ, రిగ్గింగ్ మళ్లీ పునరావృతమవుతుందని హెచ్చరించారు. ఈవీఎంలను సుప్రీంకోర్టు, హైకోర్టులు ధృవీకరించాయని గుర్తు చేశారు.

# ఇండిగోపై డీజీసీఏ ప్రత్యేక నిఘా..

**పర్యవేక్షణకు 8 మందితో బృందం**

**తీవ్ర సంక్షోభం నేపథ్యంలో డీజీసీఏ కీలక నిర్ణయం**

**సంస్థ విమాన సర్వీసులపై 10 శాతం కోత విధించిన కేంద్రం**

**9 నుంచే కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయన్న ఇండిగో సీఈఓ**

**కొత్త నిబంధనలతో పైలట్ల కొరతే సంక్షోభానికి కారణం**




విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయాలతో ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) దృష్టి సారించింది. సంస్థ కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షించేందుకు 8 మంది సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని బుధవారం ఏర్పాటు చేసింది. ఈ బృందంలోని ఇద్దరు అధికారులు ఇండిగో కార్పొరేట్ ప్రధాన కార్యాలయంలోనే ఉంటూ రోజువారీ ప్రక్రియలను పరిశీలించి, లోపాలను గుర్తిస్తారని డీజీసీఏ తెలిపింది. కొత్త విమాన డ్యూటీ నిబంధనల కారణంగా తీవ్రమైన పైలట్ల కొరత ఏర్పడటంతో ఇండిగో గత కొద్ది రోజులుగా వేలాది విమానాలను రద్దు చేయడం, ఆలస్యంగా నడపడం తెలిసిందే. దీంతో దేశవ్యాప్తంగా ప్రధాన విమానాశ్రయాల్లో గందరగోళం నెలకొంది. ఈ సంక్షోభం నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ ఇప్పటికే ఇండిగో నడపగల విమానాల సంఖ్యపై 10 శాతం కోత విధించింది. ఈ పరిణామాలను అసాధారణ పరిస్థితులుగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభివర్ణించారు. డిసెంబర్ 3 నుంచే పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి సీనియర్ అధికారులను కీలక విమానాశ్రయాలకు పంపినట్లు ఆయన 'ఎక్స్'లో తెలిపారు. మరోవైపు, ఇండిగో కార్యకలాపాలు డిసెంబర్ 9 నాటికే పూర్తిగా కుదుటపడ్డాయని సీఈఓ పీటర్ ఎల్బర్స్ నిన్న ప్రకటించారు. సంస్థ తిరిగి గాడిన పడిందని, ప్రస్తుతం 138 గమ్యస్థానాలకు రోజుకు 1,800కు పైగా విమానాలను నడుపుతున్నామని చెప్పారు. ఈ సమస్యకు దారితీసిన కారణాలపై అంతర్గత సమీక్ష ప్రారంభించామని ఆయన వెల్లడించారు.


# ఈ ఏడాదే భారీగా 1.40 లక్షల రేషన్‌కార్డుల రద్దు

**అక్టోబర్ వరకు రద్దైన కార్డుల జాబితా లోక్‌సభలో వెల్లడించిన కేంద్రం.. నకిలీలు, అనర్హతలు, వలసల వల్లే రద్దులు..**

**కేవైసీ కారణంకాదు.. అంగన్‌వాడీల్లో ఖాళీలు రెండింతల పెరుగుదల.. మైనారిటీ పథకాలపై నాలుగేళ్లుగా**

**తెలంగాణ నుంచి ప్రతిపాదనలేమీ లేవనే కేంద్రం ఆరోపణ.. నార్కోటిక్స్, సైబర్ విభాగాలకు నిధులు ఇవ్వలేమని కేంద్రం స్పష్టం**

**17 రైల్వే పనులు రాష్ట్రం భూసేకరణ జాప్యంతో అట్టడుగునకు**



తెలంగాణలో 2025లో అక్టోబర్ వరకు పది నెలల్లోనే 1.40 లక్షల రేషన్‌కార్డులు రద్దు చేశామని కేంద్రం లోక్‌సభలో వెల్లడించింది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర మంత్రి జయంతిభాయి బంభానియా ఈ వివరాలు అందించారు. నకిలీ కార్డుల నిర్మూలన, అనర్హుల గుర్తింపు, మరణాలు, శాశ్వత వలసలు ప్రధాన కారణాలేనని, కేవలం ఈ-కేవైసీ లేదా ఆధార్ ధృవీకరణ లేకపోవడం వల్ల ఒక్క కార్డూ రద్దుకాలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 56.60 లక్షల రేషన్ కార్డులు అమలులో ఉన్నాయి. ఇక అంగన్‌వాడీల్లో ఖాళీల సంఖ్య గత మూడేళ్లలో రెండింతలు పెరిగిందని కేంద్ర మహిళా-శిశు అభివృద్ధి శాఖ తెలిపింది. 'పోషణ్ ట్రాకర్' గణాంకాల ప్రకారం 2022లో 1,344గా ఉన్న ఖాళీలు 2025 అక్టోబర్ నాటికి 2,757కు పెరిగాయి. ఖాళీల భర్తీ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని కేంద్రం గుర్తుచేసింది. మైనారిటీలకు సంబంధించిన 'ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం' కింద 2020-21 నుండి ఇప్పటివరకు తెలంగాణ ఒక్క ప్రాజెక్ట్ ప్రతిపాదన కూడా పంపలేదని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో వెల్లడించారు. స్కాలర్‌షిప్‌ల మంజూరులోనూ తగ్గుదల నమోదైనట్లు చెప్పారు. ఎన్ఎండీఎఫ్సీ రుణాల విషయంలో 2022-23లో 669 మంది లబ్ధిదారులు ఉండగా, 2024-25లో అది కేవలం 8 మందికి పడిపోయిందని వివరించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలకు ఎదురుదాడి కోసం తెలంగాణ ఏర్పాటు చేసిన ప్రత్యేక శాఖలకు నిధులు ఇవ్వలేమని కేంద్రం స్పష్టం చేసింది. 'పోలీసుల ఆధునీకరణ పథకం' కేటాయింపులు మించిపోయేలా రాష్ట్రం అభ్యర్థనలు చేశాయని కేంద్ర హోంశాఖ తెలిపింది. రైల్వే విభాగం విషయానికొస్తే, రాష్ట్రంలో 63 ఆర్వోబీ ప్రాజెక్టులలో 17 పనులు భూసేకరణ సమస్యల వల్లే ఆలస్యమవుతున్నాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి చెప్పారు. 16 చోట్ల భూసేకరణ నిలిచిపోగా, ఒకచోట అలైన్‌మెంట్ నిర్ణయం పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు.

# తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలపై టీటీడీ కీలక ప్రకటన

**డిసెంబర్, జనవరి నెలల్లోని పర్వదినాల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు**

**సామాన్య భక్తుల సౌకర్యార్థం టీటీడీ కీలక నిర్ణయం**

**వైకుంఠ ఏకాదశి, రథసప్తమి రోజుల్లో అమలుకానున్న ఆంక్షలు**

**ప్రొటోకాల్ ప్రముఖులకు మాత్రమే మినహాయింపు ఉంటుందని వెల్లడి**

**సిఫార్సు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసిన దేవస్థానం**

తిరుమల శ్రీవారి ఆలయంలో రాబోయే పర్వదినాల సందర్భంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్, జనవరి నెలల్లో వచ్చే ముఖ్యమైన ఉత్సవాల రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దర్శన ప్రక్రియను సులభతరం చేసేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది. టీటీడీ ప్రకటించిన వివరాల ప్రకారం.. డిసెంబర్ 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, డిసెంబర్ 29న వైకుంఠ ఏకాదశికి ముందు రోజు, డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు, అలాగే జనవరి 25న రథసప్తమి పర్వదినం సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలు అందుబాటులో ఉండవు. అయితే, ప్రొటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రం మినహాయింపు ఉంటుందని తెలిపింది. ఈ ప్రత్యేక రోజుల్లో బ్రేక్ దర్శనాల కోసం ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టీటీడీ తేల్చిచెప్పింది. లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని వీఐపీలు, భక్తులు ఈ మార్పులను గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. వైకుంఠ ద్వార దర్శనం, రథసప్తమి వంటి పవిత్రమైన రోజుల్లో రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఈ నిర్ణయం సామాన్య భక్తులకు ఎంతో ఊరటనిస్తుందని భావిస్తున్నారు.

## ఫిబ్రవరిలో ఆటో కార్మికుల మహాధర్నాకు కేటీఆర్ పిలుపు

పెండింగ్‌లో ఉన్న వెయ్యి ఐదు వందల అరవై కోట్లు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్లలో ఐదు వేల మంది ఆటో డ్రైవర్లకు ఐదు లక్షల ప్రమాద బీమా కార్డులను ఆయన బుధవారం పంపిణీ చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ – తెలంగాణ ఉద్యమ సమయంలో ఆటో డ్రైవర్లు ముందుండి పోరాడిన చరిత్రను గుర్తుచేశారు. ఏడు లక్షల మంది ఆటో కార్మికులకు అడగకుండానే ఐదు లక్షల ప్రమాద బీమా కల్పించిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. గీతకార్మికులు, నేతకార్మికులు, రైతులు వంటి అసంఘటిత రంగానికి కేసీఆర్ అండగా నిలిచారని వివరించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బీమా రక్షణను తొలగించి కార్మికులను ఇబ్బందుల్లోకి నెట్టేసిందని ఆరోపించారు. రెండు సంవత్సరాల్లో 162 మంది ఆటో డ్రైవర్లు ప్రాణాలు కోల్పోయారని, ఇవి ఆత్మహత్యలు కాకుండా ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగిన మరణాలని వ్యాఖ్యానించారు. వారి కుటుంబాలకు పదిలక్షల పరిహారం ఇవ్వాల్సిందని అన్నారు. ఆటో కార్మికులు ఒక సహకార సంఘంగా ఏర్పడి తమ హక్కుల కోసం బలంగా నిలవాలని సూచించారు. సంక్రాంతికి ముందే డ్రైవర్లందరికీ ప్రమాద బీమా కల్పించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఓయూ అభివృద్ధికి వెయ్యి కోట్లు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్నారు. నాకు విదేశీ భాష రాకపోయినా పేదవాడి మనసు చదవడం వచ్చు. నిస్సహాయులకు సాయం చేయాలనే తపన నాది" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

**యువత నైపుణ్యాలే భవిష్యత్తు**

యువత రాజకీయాలతో మమేకమవకుండా చదువులో, నైపుణ్యాలలో ముందుకు సాగాలని సూచించారు. డిగ్రీలు సాధించినంత మాత్రాన ఉద్యోగాలు రావట్లేదని, నైపుణ్య లోటును తీర్చేందుకే యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని తెలిపారు. అంతర్జాతీయ క్రీడా స్థాయికి యువతను తీర్చిదిద్దేందుకు యంగ్ ఇండియా క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసామని చెప్పారు.

**ఫాం హౌస్‌లు లేవని రేవంత్ స్పష్టం**

కొంతమంది విసిరిన సవాలుతో కాకుండా అభిమానంతోనే ఓయూకు వచ్చానని, ఎక్కడా తనకు ఏ ఫాం హౌస్ లేదని సీఎం తెలిపారు. పదేళ్లు పాలించిన వారు దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేసారా అని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం చేపట్టిన ముఖ్య నిర్ణయాలను వివరించారురాష్ట్ర గీతం గుర్తింపు, బహుజనుల తెలంగాణ తల్లి ఆవిష్కరణ, ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన మొదలైనవి.

## గజం భూమి 350కే ఇస్తారా?

అమలవుతున్నాయా అని ధర్మాసనం నిలదీశింది. జీవో-56లో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, వాటిని పునఃపరి శీలించి అవసరమైన సవరణలు చేయాలని ఆదేశించింది. లేకపోతే కోర్టు తానే జోక్యం చేసు కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. కేసు విచా రణను జనవరి 7కి వాయిదా వేసింది. సిద్దిపేట జిల్లా కొండపాకకు చెందిన గడీల రఘువీర్‌రెడ్డి ఈ జీవోను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని ఎన్‌బీటీ నగర్ వద్ద 1,161 గజాలను గజానికి రూ.2,500కు, మరో 425 గజాలను రూ.350కు క్రమబద్ధీకరించారని ఆయన ఆరోపించారు. ఈ భూముల మార్కెట్ విలువ గజానికి సుమారు రూ.60 వేలుగా ఉండగా, ప్రభుత్వ చర్యతో ఖజానాకు భారీ నష్టం జరిగినట్టు పిటిషనర్ వాదించారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ మాట్లాడుతూ ౦ లబ్ధిదారులు ఆర్థిక శాఖకు ప్రత్యేక అభ్యర్థన చేయడంతో జీవో జారీ చేశామని తెలిపారు. ఇప్పటికే ఒక ప్లాట్‌కు విద్యుత్ కనెక్షన్ ఉండటంతో, కనెక్షన్ పొందిన సమయంలో ఉన్న ధరలను ఆధారంగా తీసుకుని క్రమబద్ధీకరణ చేశామని వాదించారు. ఈ వివరణను ధర్మాసనం ప్రశ్నిస్తూ ౦ జీవో అందరికీ ఒకేలా ఉండాలి, వ్యక్తిగత ప్రయోజనాలకు అనుగుణంగా ఉండకూడదని స్పష్టం చేసింది. మురికివాడల క్రమబద్ధీకరణకే పరిమితులు ఉంటాయని, 1998 నాటి ధరలను తీసుకోవడం సమర్థనీయం కాదని వ్యాఖ్యానించింది.

## తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షించనున్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద కూడా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు రూ.8.20 కోట్ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. కోడ్ ఉల్లంఘనలపై 229 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. సరిహద్దుల్లో 54 చెక్‌పోస్టులు, రాష్ట్రవ్యాప్తంగా 537 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు నిరంతరం గస్తీ కాస్తున్నాయి. పోలింగ్ జరిగే మండలాల్లో మద్యం దుకాణాలను మూసివేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. మొత్తం మూడు దశల్లో (డిసెంబర్ 11, 14, 17) ఈ ఎన్నికలు జరగనున్నాయి.

## ఇండియా-పాక్ యుద్ధం నేనే ఆపా: ట్రంప్

హడావుడి చేశారు. వలసల విషయానికొస్తే సోమాలియా, అఫ్ఘానిస్థాన్ వంటి మూడో ప్రపంచ దేశాల నుంచి వచ్చే ప్రవాసులను పూర్తిగా నిలిపేశానని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే నార్వే, స్వీడన్, డెన్మార్క్ వంటి దేశాల నుంచి ప్రజలు అమెరికాకు రావడం లేదని విచారం వ్యక్తం చేశారు. గత ఏప్రిల్‌లో జమ్మూ%-%కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మృతిచెందిన ఘటన, దానికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కూడా ట్రంప్ మాటల్లోకి వచ్చింది. అప్పట్లో పాక్ యుద్ధానికి సిద్ధమైందని, దానిని తానే ఆపానని అప్పుడే చెప్పుకున్న ట్రంప్ మళ్లీ అదే వ్యాఖ్యలు పునరావృతం చేశారు. అయితే భారత ప్రభుత్వం అప్పట్లోనే ఆయన వాదనను కొట్టిపారేసి, శాంతి చర్చల ద్వారా ఇరు దేశాలు సమస్యను పరిష్కరించుకున్నాయని స్పష్టంచేసింది.

## హైదరాబాద్ చేరనున్న అర్జెంటీనా సూపర్‌స్టార్

ప్రముఖులను కలుసుకొనే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మెస్సీ పర్యటన నేపథ్యంలో పోలీసుశాఖ ఏ మాత్రం రాజీపడకుండా భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమైంది. హైదరాబాద్, రాచకొండ కమిషనర్లు వీసీ సజ్జనార్, సుదీర్‌బాబు, నగర ట్రాఫిక్ శాఖ చీఫ్ జోయల్ డెవిస్‌లు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. స్టేడియం పరిసరాల్లో పాస్‌లు, టికెట్లు ఉన్నవారినే అనుమతించేలా కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఫలక్‌నుమా ప్యాలెస్ ఇప్పటికే ఎన్నో జ్ఞాపకాలు సొంతం చేసుకుంది. సల్మాన్ ఖాన్ సోదరి అర్పిత ఖాన్ వివాహ వేడుకకు సాక్ష్యమైందీ ప్రదేశం. ఇవాంకా ట్రంప్‌కు ప్రధాని మోదీ ఇచ్చిన విందుకూ ఇదే వేదిక. ఇప్పుడు మెస్సీ బస ఇవ్వడంతో అంతర్జాతీయ క్రీడా వర్గాల్లో ఈ ప్యాలెస్ పేరు మరోసారి మారుమోగనుంది. శనివారం రాత్రి ఫలక్‌నుమాలోనే విశ్రాంతి తీసుకునే మెస్సీ, ఆదివారం ఉదయం తిరిగి శంషాబాద్ నుంచి ప్రత్యక్షంగా బయలుదేరనున్నారు. భద్రతా కారణాల వల్ల ఆయన షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని అధికారులు స్పష్టంచేశారు.

# “వందేమాతరం భారత ఐక్యతకు శాశ్వత జ్యోతి”

## పార్లమెంటులో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్ (వాయిస్ టుడే) : వందేమాతర గీతం భారతీయుల ఐక్యత, ఆత్మగౌరవం, జాతీయ చైతన్యానికి శాశ్వత ప్రతీకగా నిలిచిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో బుధవారం జరిగిన చర్చలో పేర్కొన్నారు. వందేమాతరపై జరిగిన ప్రత్యేక చర్చలో పాల్గొని ఆయన చారిత్రక వివరాలు, స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గీతం పోషించిన మహత్తర పాత్రను నూతన తరం ముందు ఉంచారు.



### వందేమాతర – స్వాతంత్ర్యానికి జ్యోతి

బంకించంద్ర ఛటర్జీ 1875లో ఆనందమఠం నవల కోసం రచించిన ఈ గీతం బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలకు ఇంధనం ఇచ్చిందని ఎంపీ రవిచంద్ర తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో వందేమాతర గళం వినిపించిన ప్రతి ఊరు తిరుగుబాటు జ్వాలలతో రగిలిపోయిందని ఆయన గుర్తుచేశారు. ఈ గీతానికి 150 ఏళ్లకు పైగా గౌరవనీయమైన చరిత్ర ఉందని, ఇది ప్రతి భారతుడికి ప్రేరణస్రోతస్వినిగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో వందేమాతర ఉద్యమం %–% నిజాం పాలన వణికించిన నినాదం

వందేమాతర గీతం తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనపై గళమెత్తడానికి విద్యార్థులు, ఉద్యమకారులకు శక్తినిచ్చిందని రవిచంద్ర పేర్కొన్నారు. 1938లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు వందేమాతర పాడినందుకు వారిని గదుల్లో బంధించి, తీవ్ర నిర్భంధానికి గురి చేయగా నిజాం రాజ్యంలో భారీ ఆందోళనలు చెలరేగి పాలకులు వణికిపోయారని గుర్తించారు.

ఈ సంఘటనలో 1550 మంది విద్యార్థులను బహిష్కరించగా, వారిని చేర్చుకోవద్దని నిజాం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే నాగపూర్ విశ్వవిద్యాలయం వారికి ప్రవేశం కల్పించిన గొప్ప ఉదాహరణను ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు. ఈ బహిష్కృత విద్యార్థుల్లో మన దేశపు మాజీ ప్రధాని పీ.వి. నరసింహారావు కూడా ఉండటం మనందరికీ గర్వకారణమని తెలిపారు.

### తెలంగాణ & భారత స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి

నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ ధీరులైన సర్వాయి పాపన్న గౌడ్, కొమురం భీమ్, దొడ్డి కొమురయ్య, చిట్యాల ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, బద్ధం ఎల్లారెడ్డి వీరందరి పోరాటాలకు వందేమాతర స్ఫూర్తినిచ్చిందని అభివర్ణించారు. అలాగే బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా తిరగబడిన మహనీయులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, సరోజినీ నాయుడు, కందుకూరి వీరేశలింగం, బూర్గుల రామకృష్ణారావు, స్వామి రామానంద తీర్థ, పుచ్చలపల్లి సుందరయ్య, మాడపాటి హనుమంతరావు, ముఖ్దూం మొయినుద్దీన్ వీరందరికీ ఈ గీతమే ప్రేరణ అని ఎంపీ రవిచంద్ర తెలిపారు.

చరిత్రను మలచిన నినాదాలు

సత్యమేవ జయతే ఉపనిషత్తు పాఠం,

“జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ” అన్న రామాయణ శ్లోకం, కారల్ మార్క్స్ ఉద్యమ నినాదాలు ఇవన్నీ భారతీయుల వికాసానికి మైలురాళ్లుగా నిలిచాయని, వందేమాతర కూడా అదే కోవలోని గొప్ప స్ఫూర్తిదాయక గీతమని ఆయన కొనియాడారు.

### వందేమాతరం నేటికీ భారతీయ ఐక్యతకు దిక్సూచి

వందేమాతర గీతం ఈ రోజూ భారతీయులలో ఐక్యత, దేశాభిమానం, గౌరవాన్ని పెంపొందిస్తూ ఆదర్శవంతమైన జాతీయ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.



## విద్య ద్వారానే సమాజంలో ఎదుగుదల, గౌరవం మరియు గొప్ప స్థానం లభిస్తుంది

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(వాయిస్ టుడే): జగతగిరిగుట్ట ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు నేడు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ సుమారు 160 మంది కి అల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణి చెయ్యడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్య ఏ ఒక్కరి సొత్తు కాదని,వాస్తవానికి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే నేడు అనేక ఉన్నత పదవులో ఉన్నారని,ప్రభుత్వ అధికారులు, కలెక్టర్లు,ఐపీఎస్ అధికారులు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వాళ్లేనాని అంత ఎదుగుదల ప్రభుత్వ పాఠశాలలో ఉందని కావున విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు.

మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అని చెప్పుకున్నారని,కావున మన ప్రాంతంలో చదివే పిల్లలు అధికారులుగా ఎదిగి ఈ ప్రాంతానికి,ప్రజలకు సహాయం చేసి ఒక మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.విద్యార్థులకు మండల సహాయ కార్యదర్శి హరినాథ్,జర్నలిస్ట్ నాయకులు తొండ వెంకట్, బాబు, వంశీ లు కుడా పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు సుధాకర్,రత్నం లు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించి కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(వాయిస్ టుడే): దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ తాండా –2 లో దాదాపు 2.00 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న ప్రధాన రహదారి సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ లోని ప్రతిబస్తీ, ప్రతి కాలనీలో మౌలిక వసతులను కల్పించి కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ లోని ప్రతి బస్తీలు, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ కుమారుడు కన్నె స్వామి జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, శంకర్ నాయక్, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నాయకులు బెన్సింగ్ నాయక్, జగన్ నాయక్, రవీందర్ నాయక్, ప్రవీణ్ నాయక్, రవీందర్ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# “జనాభా గణనలో కుల గణన నిర్ణయానికి ప్రధాని మోదీకి ధన్యవాదాలు”

## జాతీయ బీసీ సెమినార్‌లో పార్లమెంట్ సభ్యుల అభిప్రాయం

హైదరాబాద్, డిసెంబర్ 10: చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు బీసీ ఉద్యమం కొనసాగించాలని వివిధ పార్టీలకు చెందిన 12 మంది పార్లమెంట్ సభ్యులు పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీల హక్కులపై జాతీయ సెమినార్ జరిగింది. వివిధ రాష్ట్రాల నుండి మేధావులు, ఉద్యమకారులు, బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సభకు తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, బీసీ జేఏసీ కో–ఆర్డినేటర్ గుజ్జ సత్యం అధ్యక్షత వహించగా, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కో%–%ఆర్డినేటర్ డా. ర్యాగ అరుణ్‌కుమార్, జాతీయ కార్యదర్శి బాణాల అజయ్‌కుమార్ సమన్వయం చేశారు.

పార్లమెంట్ సభ్యులు శ్రీ బస్తిపాటి నాగరాజు, వద్దిరాజు రవిచంద్ర, అంబికా, లక్ష్మీనారాయణ, బీద మస్తాన్‌రావు, పాక సత్యనారాయణ తదితరులు ఈ సెమినార్‌లో పాల్గొని బీసీ హక్కులపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



### పార్లమెంట్ సభ్యుల ప్రసంగాల్లో ముఖ్యాంశాలు..

జనాభా గణనలో కుల గణన చేపట్టాలని నిర్ణయించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులు, ముఖ్యమైన విధాన మార్పులు మోదీ నాయకత్వంలోనే సాధ్యమవుతాయని నమ్మకం వ్యక్తం చేశారు.

కుల గణన వివరాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బీసీలకు తగిన వాటా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచంలో అగ్రదేశంగా ఎదుగుతున్న భారతదేశంలో, బీసీల భవిష్యత్తు మరింత బలపడుతుందని తెలియజేశారు.

### సమావేశం ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది:

చరిత్రలో తొలిసారి కుల గణన నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు.

అసెంబ్లీ–పార్లమెంట్ ఎన్నికల్లో 50% బీసీ రిజర్వేషన్లు కల్పించేలా బీసీ బిల్లు తీసుకురావాలి.

కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి, 2 లక్షల కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పథకం అమలు చేయాలి.

విద్య/ఉద్యోగ రిజర్వేషన్లు 25% నుండి 50%కి పెంచాలి.

ప్రమోషన్‌లలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయడానికి రాజ్యాంగ సవరణ చేయాలి.

బీసీలకు ఉన్న క్రీమీ లేయర్ నిబంధన తొలగించాలి.

పారిశ్రామిక విధానంలో 50% బీసీ కోటా అమలు చేయాలి.

హైకోర్టు–సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాలలో SC/ST/BC రిజర్వేషన్లు అమలు చేయాలి.

ప్రైవేట్ రంగంలో కూడా SC/ST/BC రిజర్వేషన్లు అమలు చేయాలి.

స్థానిక సంస్థల రిజర్వేషన్లు బీసీల జనాభా మేరకు పెంచాలి.

దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో రెండు బీసీ నవోదయ పాఠశాలలు ఏర్పాటుచేయాలి.

పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను పూర్తిగా అమలు చేయాలి.

బీసీల ఆర్థిక అభివృద్ధి కోసం BC సబ్ ప్లాన్ అమలు చేయాలి.

SC/ST యాక్టుల మాదిరిగా బీసీల హక్కుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి.

సెమినార్‌లో వెంకటేష్, అనంతయ్య, ఆది మల్లేశం, మనోజ్ గౌడ్, శ్రీమన్, జక్కన్ సంజయ్, శ్రీనివాస్, శివకుమార్ యాదవ్, వేణు యాదవ్, కిషోర్, లక్ష్మీప్రసన్న, ప్రియాంక, స్వరూప, పద్మా, పరశురాం, చండిక గౌడ్, వసంత గౌడ్, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మరికొండ గణేష్ ఎంపిక

### అభినందించిన శ్రీ వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):– జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థి మరికొండ గణేష్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి 17 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలలో %ఖ% అండర్ 17 1500 మీ. అథ్లెటిక్స్ లో పాల్గొననున్నారు. మంగళవారం శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం గణేష్ ను అభినందించి మేమేంటో అందజేసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ పర్యవేక్షణలో గణేష్ శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరించాలని వినతిపత్రం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10( వాయిస్ టుడే): న్యూఢిల్లీ భారీ పరిశ్రమలు మరియు ప్రభుత్వ రంగ సంస్థల శాఖ కార్యాలయంలో లోకసభ సభ్యులు మల్లు రవి, ఈటెల రాజేందర్, హిబి ఇడెన్, కేరళ రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిస్టాస్ ఎంవోఎస్ భూపతి రాజు పాటు మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి కలిసి భారతదేశంలో ఉన్న ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరించాలని మరియు ఉద్యోగుల బకాయలు చెల్లించాలాని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి సానుకూలంగా స్పందించి వచ్చే మూడు నెలల్లో దేశంలో ఉన్న ఎచ్ఎంటి మెషిన్ టూల్స్ పునరుద్ధరణ మరియు ఉద్యోగుల బకాయలు చెల్లింపునకు కృషి చేస్తానాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కమ్రాన్ రిజ్వి జాయింట్ సెక్రటరీ ప్రేమ్ చాంద్ మౌర్య డైరెక్టర్ నరేష్ కుమార్ బ్రెష్టస్, హైదరాబాద్ ఎచ్ఎంటి జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. శ్రీశైలం, ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ ఏన్ చారీ, జాయింట్ సెక్రటరీ ఎ. శ్రీహరి, పింజొర్ ఎచ్ఎంటి సంజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ విశాల్ శర్మ, అజ్మీర్ ఎచ్ఎంటి ప్రెసిడెంట్ కైలాష్ సింగ్ పాటు తదితరులు పాల్గొన్నారు..



## వైకుంఠధామంలో చికెన్ డంపింగ్‌కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి

### నిజాంపేట్ కమిషనర్ సాబేర్ అలీని ఆదేశించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ....

కుత్బుల్లాపూర్ డిసెంబర్10(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని వైకుంఠధామంలో మౌలిక వసతుల కల్పనపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫర్ ఏ బెటర్ సొసైటీ సభ్యులు వైకుంఠధామంలో కనీస వసతులు కల్పించకుండా కొందరు వ్యక్తులు వైకుంఠధామం అభివృద్ధి కమిటీ పేరిట వైకుంఠధామాన్ని ఎటువంటి అభివృద్ధి చేయకపోగా, అక్రమ చికెన్ వేస్టేజ్ డంపింగ్ యార్డ్ గా వైకుంఠధామాన్ని మారుస్తున్నారని ఎమ్మెల్యే విన్నవించారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ... వైకుంఠ దామం అనేది ప్రతి వ్యక్తి జీవితంలో గౌరవప్రదమైన చివరి మజిలీ అని అలాంటి వైకుంఠధామంలో మౌలిక వసతులకు తక్షణమే నిధులు కేటాయించి స్నానపు గదులు, నీటి సరఫరాతో పాటు బోర్ మోటార్ ను బిగించి పరిశుభ్రంగా ఉంచాలని, అదే విధంగా వైకుంఠధామం ప్రవేశ ద్వారం వద్ద శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. వైకుంఠధామం లో చికెన్ వేస్టేజ్ డంపింగ్ కు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వెంటనే వారిపై క్రిమినల్ కేసుల నమోదు చేయాలని కమిషనర్ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డివిజన్ అధ్యక్షులు ఉప్పు జశ్వంత్, శ్రీకర్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పితా ప్రకాష్, నాయకులు విజయ్ కుమార్, వై. ఎస్, రిషి, సాయికుమార్, నారాయణ గుప్తా, లలితా రెడ్డి, ఉప్పు శిల్ప, కాలనీవాసులు మోహన్ రెడ్డి, భరద్వాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం 11 డిసెంబరు 2025



## మున్సిపాల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**గాజులరామారం మహాదేవపురం రోడామేస్త్రి నగర్ సరిహద్దుల కోసం**

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజుల రామారాం మహాదేవపురం, రోడా మేస్త్రి నగర్, కు సంబంధించిన సరిహద్దుల కోసం కుతుబుల్లాపూర్ మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వివరణ అడగడం జరిగింది, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తో గాజులరామారం సంబంధించి నా సరిహద్దులు తెలియ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, పుప్పల భాస్కర్, వారాల వినోద్, రుద్ర అశోక్, అడ్వకేట్ కమలాకర్, శివ నాయక్, జునైత్, రంజాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## రోడ్ కబ్జాకు గురై అక్రమ నిర్మాణాలు చెప్పాడున్నరంటు ధర్నా కు దిగిన రైతులు

**ఎస్సారెస్పీ అధికారులు సర్వే చేసిన రిపోర్టును రైతులకు అందజేయాలి**

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.డిసెంబర్10: రైతుల పంట పొలాలకు వెళ్లే దారిని కొందరు ఆక్రమించుకుని కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తు ధర్నాకు దిగిన ఘటన జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలో చోటు చేసుకుంది. మెట్పల్లి రైతులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని వెల్లుల్ల రోడ్ లో గల ఎస్సారెస్పీ డి 32 కాలువను అనుకోని సర్వే నెంబర్ 1094 లో నిర్మిస్తున్న మేఘన వెంచర్ 40 ఫీట్ రోడ్ నుండి మల్లె తోట వరకు లింక్ రోడ్ ఇవ్వాలని,హనుమాన్ నగర్ కాలనీ వైపు నుండి (ఎస్ఆర్ఎస్పి) డి 32 కాల్వవైపు సీసీ రోడ్డు నిర్మించి రైతులకు సౌకర్యం కల్పించాలని కానీ ఇప్పటికే హనుమాన్ నగర్ కాలనీ ఎస్సారెస్పీ కాల్వ డి 32 ను అనుకోని అక్రమంగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టారని ఆరోపిస్తు ధర్నాకు దిగమని అన్నారు. ఇదివరకే పట్టణ మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ టి పి ఓ కు,స్థానిక ఎమ్మార్వో లు(ఎస్ఆర్ ఎస్పి) అధికారులు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారే తప్ప ఇప్పటివరకు చర్యలు లేవని ఆరోపిస్తు రోడ్ ఎక్కాల్సి వచ్చిందని దయచేసి ఎస్ ఆర్ ఎస్ పి డి 32 కాల్వ వివరాలు రైతులమైన మాకు రిపోర్ట్ వివరాలు ఇచ్చి, ఎస్ ఆర్ ఎస్ పి డి 32 కాల్వ ను రోడ్ గా అభివృద్ధి చేసి మూడు వందల కుటుంబాల రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు లేఖలు పేర్కొన్నారు. పైన పేర్కొన్న సమస్యలను ఇదివరకే ప్రజావాణిలో పాటు, ఎస్సారెస్పీ మెట్ పల్లి కార్యాలయం లో సైతం ఫిర్యాదు చేశామని దానికి సానుకూలంగా స్పందించిన ఎస్సారెస్పీ అధికారులు సర్వే చేశారే తప్ప ఇప్పటివరకు ఎలాంటి రిపోర్టు ఇవ్వలేదని వెంటనే సర్వే చేసిన రిపోర్టులను రైతులకు అందజేయాలని కోరారు. విషయం తెలుసుకున్న మెట్పల్లి పోలీసులు ధర్నా సమీపానికి చేరుకొని రైతులను ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సంగ గంగాధర్, ఏశాల రమేష్,బొడ్ల సాగర్,రామకృష్ణ,ఆకుల ప్రవీణ్, బోయినపల్లి చంద్రశేఖర రావు, పరిపల్లి రవి,బొడ్ల అనిల్,బొడ్ల అంజయ్య,గజరాజ రెడ్డి,బొడ్ల రాహుల్,సంఘ ప్రతాప్,చేర్లపల్లి అంజా గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్, పూదరి సుధాకర్ గౌడ్,గంగాధర్ గౌడ్ మరియు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



## కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు లేడీస్ ఎంపోరియం సంఘం చేయూత

జగిత్యాల జిల్లా (వాయిస్ టుడే): కొండగట్టు ప్రాంతంలో కొన్ని రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో జీవనోపాధి కోసం చిన్న దుకాణాలు నడుపుతున్న పలు కుటుంబాలు సమస్తాన్ని కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయి. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యులు, అనుబంధ హోల్‌సేల్ వ్యాపారస్తులు ముందుకు వచ్చి సహాయాన్ని అందించారు. లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ అధ్యక్షులు దీటి అజయ్య పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో మొత్తం 23 కుటుంబాలకు నిత్యవసర సహాయం అందించబడింది.

8 కుటుంబాలకు దుప్పట్లు, రగ్గులు, బెడ్‌షీట్లు వంటి అవసరమైన వస్తువులను కీ"శే" చెవుల రాజలింగయ్య పటేల్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందజేశారు. మిగతా 15 కుటుంబాలకు లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ తరపున నిత్యవసర సామగ్రి పంపిణీ చేశారు. అదనంగా, భారత్ క్లాత్ %ఽ% సారీ సెంటర్ కటుకం అమర్నాథ్ బాధితులకు 23 చీరలు అందజేసి తమ సేవను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ అధ్యక్షులు దీటి అజయ్య పటేల్, గౌరవ అధ్యక్షులు కొత్తపెల్లి నాగభూషణం, గాజుల మల్లికార్జున్, కోట శ్రీనివాస్, ఊటూరి శ్రీదర్, నీలి వేణుమాధవ్, కైలాష్ పతి, అజీజ్ నూరి, కొక్కుల రమ???, శ్రీనివాస్ బి, శ్రీనివాస్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు. అగ్ని ప్రమాదంతో అన్నిటిని కోల్పోయిన కుటుంబాలకు స్థానిక సంఘాలు ఇలాగే అండగా నిలవడం ప్రజల్లో ప్రశంసలు పొందుతోంది.

# ఎస్.పి కళాశాలలో జిహెచ్ఎంసి అవేర్నెస్ కార్యక్రమం

**తడి, పొడి చెత్త వేరు చేయడం టొబాకో వాడకంపై విద్యార్థులకు అవగాహన**

సికింద్రాబాద్, డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) : తడి, పొడి చెత్త వేరు చేయడం టొబాకో వాడకం పై జిహెచ్ఎంసి అధికారులు సికింద్రాబాద్ పద్మారావు నగర్ లోని ఎస్.పి కళాశాలలో సికింద్రాబాద్ నార్త్ జోన్ బేగంపేట్ సర్కిల్ 30 విభాగం శానిటరీ సూపర్వైజర్ బి.ధన గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సానిటరీ సూపర్వైజర్ ధనా గౌడ్ మాట్లాడుతూ... ఇంటిలో ఉత్పన్నమయ్యే తడి పొడి వ్యర్థ పదార్థాల చెత్త లను తడి చెత్తగా పొడి చెత్తగా వేరు చేయకపోవడం వల్ల రానున్న రోజులలో వ్యర్ధ చెత్త పదార్థాలకు స్థలం ఎక్కువగా అవుతుంది అని మనుషుల మనుగడకు తక్కువ అవుతుందనే ఉద్దేశంతో ఉన్నత అధికారుల ఆదేశాలతో ఈ సందేశాన్ని సమాజంలో తీసుకు వెళ్లాలని భావనతో సిబ్బంది ఇంటి ముందు వచ్చే స్వచ్ఛ ఆటోలనే తడి పొడి చెత్తను వేరు,వేరుగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో టొబాకోకు సంబంధించిన ధూమపానాలను వినియోగించడం వల్ల, వినియోగదారుల కంటే పక్కన ఉన్న వారికే ఎక్కువ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, సిగరెట్ను వినియోగించి ముట్టించిన వెంటనే భయంకరమైన రసానిక పదార్థాలు ఈ ధూమపానంలో 4000 రకాల రసాయనాక పదార్థాలు ఇమిడి ఉంటాయని, ముఖ్యంగా ఆర్సెనిక్, కార్బన్ మోనాక్సైడ్, ఫార్మల్ 8 అని రకాల వాటి ద్వారా యాక్టు స్మోకింగ్ కంటే ఎక్కువ పాజిటివ్ స్మోకింగ్ చాలా ప్రమాదకరమని ఇది ప్రాణాంతకాన్ని దారితీస్తుందని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, మిత్రులకు బంధువులకు ఈ అవేర్నెస్ తీసుకురావడంలో ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు తడి పొడి చెత్త వేరుతో పాటు టొబాకో పై అవగాహన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది సానిటరీ జవాన్ కే. రాజు, శంకర్, సంజీవయ్య, ఆంజనేయులు, రాజు, ఆగస్టీన్, ఎస్.ఎఫ్.ఐ.లు కోటి, రేణులత, తోపాటు కళాశాల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









## మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కమటం శ్రీలత

**నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ**



హైదరాబాద్: డిసెంబర్ 10(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షురాలుగా కమటం శ్రీలత నియామకమైంది. ఈ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ హబ్సిగూడలోని కార్యాలయంలో కమటం శ్రీలతకు నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన కమటం శ్రీలత మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు తనవంతు కృషి చేస్తూ మహిళల అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో, ఆర్థికంగా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఈ నూతన కార్యవర్గంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలుగా భూమ గారి శివరంజని, మేడ్చల్ జిల్లా సెక్రటరీగా కొట్టే అరుణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా గాజుపాటి ఆండాలు, శేరిలింగంపల్లి కన్వీనర్ గా శీలం మమత, డివిజన్ అధ్యక్షురాలుగా తేలు సునీత లు నియామకమయ్యారు. మా అందరికీ ఈ పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ కి ధన్యవాదములు తెలిపారు.



## షాహీ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల నిరసన దీక్ష మూడో రోజు

నాచారం (వాయిస్ టుడే):నాచారం షాహీ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ 17 వందల మంది మహిళా కార్మికుల నిరసన దీక్ష మూడో రోజు కొనసాగింది. మాజీ ఉప్పల్ ఉప్పల్ శాసనసభ్యులు NVSS ప్రభాకర్ ప్రభాకర్ మహిళా కార్మికుల మద్దతుగా వారి మధ్యలోనే వుంటూ యాజమాన్యంతో చర్చలు జర్పినప్పటికి స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం, యాజమాన్యం మహిళా కార్మికులపై అసభ్య పదజాలంతో దూశించడం, యాజమాన్యం చేస్తున్న దౌర్జన్యంలపై కార్మిక కమీషనర్ కి, మరియు జాతీయ మానవహక్కుల కమిషన్, మహిళా కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,తిరుపతి సత్యనారాయణ, తెలంగాణ సంపత్, రాజిరెడ్డి, క్రాంతికుమార్,పుప్పాల వెంకటేష్, రవీంద్ర సాగర్,మంజులవాని,కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలియజేశారు.

## జి.పి.ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొంపల్లి విజయ రావు



సికింద్రాబాద్, డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): బుధవారం లకిడికపూల్ లోని అశోక హోటల్‌లో గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికకు ఎలక్షన్ అధికారులుగా హైదరాబాద్ జిల్లా ఆర్డీవో రామకృష్ణ, పాక రమేష్, ఖైరతాబాద్ మండల్ ఎమ్మార్వో ప్రేమ్ సాగర్, తాసిల్దార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు, రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్ శ్రావణ్ గౌడ్, చంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జి.పి.ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కొంపెల్లి విజయరావు, ప్రధాన కార్యదర్శి బి. సుదర్శన్, కోశాధికారిగా ఓషన్న, ఉపాధ్యక్షులుగా ఏ.స్వామి, సౌజన్య, వి. గణేష్, టీ. రాములు, అసోసియేట్ అధ్యక్షులు:- పాక రాజు, పీ. విజయ్ కుమార్, కే. అనిల్, మహిళ అధ్యక్షురాలు :- శివ రంజిని, కమిటీ సభ్యులు గజ్వేల్ నరేష్, శ్యాంసుందర్,సంగీత, మనోహర్, కే. రాజు, పద్మలత, రేఖ, నియమితులయ్యారు ఈ మేరకు నియామక పత్రాలను వారికి అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## పవిత్ర హత్య కేసులో నిందితుడు అరెస్ట్...

**పెళ్లికి నిరాకరించిందనే కోపంతో యువతి హత్య...**



సికింద్రాబాద్, డిసెంబర్10 (వాయిస్ టుడే ప్రతినిధి): వారాసిగూడ బాపూజీనగర్‌లో యువతి పై జరిగిన క్రూరహత్య కేసులో నిందితున్ని దుక్కా ఉమాశంకర్(24) గా గుర్తించి అతని కదలికలను రెండు రోజులుగా పరిశీలించి చిలకలగూడ ప్రాంతంలో నిందితున్నీ వారసిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఈస్ట్జోన్ డీసీపీ బాలస్వామి , అడిషనల్ డీసీపీ నర్సయ్య , ఏసీపీ శశాంక్ రెడ్డి, ఇన్ స్పెక్టర్ మధు సూదన్ రెడ్డితో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 8న జరిగిన ఈ ఘటనలో ముద్దాయిని ట్రేస్ చేసేందుకు పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి, రెండు రోజుల పాటు సమాచార సేకరణ చేసి చివరకు చిలకలగూడలో అత డిని పట్టుకున్నామన్నారు. పవిత్ర కుటుంబం పది ఏండ్ల క్రితం శ్రీకాకుళం జిల్లా నుంచి జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు చేరుకుందనీ, జడగ లక్ష్మీ, కాంతారావు దంపతుల ఇద్దరు కుమార్తెలలో పెద్దదైన పవిత్రను పెళ్లి చేసుకోవాలని ఒక సంవత్సరం క్రితం ఉమాశంకర్ ప్రతిపాదించగా పెద్దల సమక్షంలో అంగీకరించారనీ, అయితే గత కొన్ని నెలలుగా నిందితుడు మద్యం మత్తు లో ఫోన్ చేసి వేధిస్తున్నాడని పవిత్ర తన తల్లిదండ్రులకు తెలిపిందని, దాంతో ఉమాశంకర్ తో తమ కుమార్తె వివాహం నిర్ణ యాన్ని రద్దు చేసుకున్నారన్నారు. డిసెంబర్ 6న కుటుంబం మొత్తం దేవునికి మొక్కు తీర్చు కునేందుకు విజయవాడ కనక దుర్గమ్మ ఆలయానికి వెళ్లి 7వ తేదీ రాత్రి తిరిగి వచ్చారని, 8వ తేదీ మధ్యాహ్నం ఉమాశంకర్ వారి ఇంటికి వచ్చి, తన అనుమతి లేకుండా పవిత్రను విజయవాడకు ఎందుకు తీసుకెళ్లారని కుటుంబంతో వాగ్వాదం ప్రారంభించాడు. పెళ్లి కుదిరి నప్పటి నుంచి అప్పుడప్పుడు తన వద్ద తీసుకున్న డబ్బు ఇవ్వాలని ఉమా శంకర్ వారిని డిమాండ్ చేయగా, పవి త్ర తల్లి అతనికి రూ.1.10లక్షలు నగదుఇచ్చింది. ఆ డబ్బులను జేబులో పెట్టుకున్న ఉమా శంకర్ తనకు మంచినీళ్లు కావాలని కోరగా నీళ్లు తెచ్చేందుకు పవిత్ర తల్లి మరో గదిలోకి వెళ్లిన సమయంలో ఉమాశంకర్ వెంట తెచ్చుకున్న కత్తితో పవిత్ర చెల్లెల్లు చూస్తుండగానే గొంతులో కత్తి దించి, అక్కడికక్కడే చంపి పారిపోయాడు. ఈ ఘటన మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో చోటుచేసుకుంది.దర్యాప్తు లో పోలీస్ అధికారులు నిందితుడి కదలికలను సీసీటీవీ దృశ్యాల ఆధారంగా గుర్తించి, డిసెంబర్ 10 ఉదయం చిలకలగూడ స్కందగిరి ప్రాంతంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడు దుక్కా ఉమాశంకర్ (24), యూసుఫ్‌గూడ రెహమత్‌నగర్‌లో నివసిస్తూ, టైల్‌వర్క్ చేస్తూ ఉంటాడని, స్వగ్రామం శ్రీకాకుళం జిల్లాలోని మిర్యాపుట్టి మండలం సిరియకండి గ్రామం అని డీసీపీ తెలిపారు.ఈ కేసు చేధించడంలో ఇన్‌స్పెక్టర్ ఏ. మధుసూదన్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పురేందర్ రెడ్డి, లాలాగూడ డీఐ రామకృష్ణ, వారాసిగూడ సిబ్బంది గాలెబ్, వేణు, దేవేందర్, రామకృష్ణ, దస్తగిరి, అలాగే చిలకలగూడ క్రైమ్ టీమ్ సభ్యులు జగదీశ్, గణేష్ కీలకపాత్ర పోషించారని డీసీపీ తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జార్జిరెడ్డి పి డి ఎస్ యు నేతల వినతి పత్రం

సికింద్రాబాద్ డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ పర్యటనలో భాగంగా ఆర్ట్స్ కళాశాలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి కి జార్జిరెడ్డి పి డి ఎస్ యు నేతలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జార్జి రెడ్డి పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్, ఓయూ అధ్యక్షులు కె.స్వాతి లు మాట్లాడుతూ ఓయూ అభివృద్ధి కి రూ. 1000 కోట్లు నిధులపై జీ.ఓ విడుదల చేయడం పట్ల, టీచింగ్ పోస్టుల భర్తీ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసి జార్జిరెడ్డి పి డి ఎస్ యు స్టూడెంట్ ఎజెండాను రూపొందించిందని, ఆ ఎజెండా అమలుకు ప్రభుత్వం కృషి చేయాలని, ఓయూ విద్యార్థుల అభివృధి, సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశానన్నారు.



**వినతి పత్రం లోని ప్రధాన అంశాలు:**

ఓయూ విద్యార్థులకు ఉచిత మెస్ వసతి కల్పించాలి. మెస్ డిపాజిట్ల పేరుతో ఫీజుల వసూలు చేసే పద్దతిని రద్దు చేయాలి.

ఓయు విద్యార్థులకు ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలి.

ఓయు రీసెర్చ్ స్కాలర్స్ కు, స్టూడెంట్స్ కు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి నెల ఫెలోషిప్ ఇవ్వాలి

ఓయూ విద్యార్థుల స్కాలర్షిప్ పెంచాలి

యూనివర్సిటీలో పెంచిన కోర్సు ఫీజులు, ఎగ్జామినేషన్ ఫీజులు తగ్గించాలి.

ఓయూ లోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలి.

డబుల్ పీ.జీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్మెంట్ అందించాలి. పెంచిన ఫీజులు తగ్గించాలి.

ఓయు లో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలి.

ఓయూ లో రద్దు చేసిన 2017, 2018 పి.ఎచ్.డి అడ్మిషన్లను పునరుద్ధరించాలి. వారి థీసెస్ సబ్మిషన్ కోసం వన్ టైమ్ చాన్స్ ఇవ్వాలి.

టీచింగ్ ,నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

పెండింగ్ లో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయాలి

విద్యా సంస్థల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి.

ఓయూ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలి. సమస్యలు పరిష్కరించాలి.

ఓయూ భూములు పరిరక్షించాలి.

ప్రతి రాష్ట్ర బడ్జెట్ లో ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్లు నిధులు కేటాయించి, విడుదల చేయాలి

ఓయూ అటానమస్ ను గౌరవించాలి. క్యాంపస్ డెమొక్రసీని పరిరక్షించాలి.

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల ను సకాలంలో విడుదల చేయాలి

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి ఉద్యమకారులకు న్యాయం చేయాలి.

**వేయి కోట్లు వద్దు జాబ్ క్యాలెండర్ కావాలి : విద్యార్థులు...**

తమ సమస్యల్ని తెలపాలని పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జాబ్ క్యాలెండర్ గూర్చి మాటే మాట్లాడలేదని విద్యార్థులు ఆక్రోషించారు. 1000 కోట్లు కేటాయిస్తే అది మాకు కడుపునిండదని జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తేనే నేను ఉద్యోగాలు సంపాదించుకొని కడుపు నింపుకుంటా మనీ విద్యార్థులు అన్నారు. విద్యార్థులు అతి త్వరలో అన్ని సంఘాలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

**అందరూ మమ్మల్ని మోసం చేస్తున్నారు...**

**కాంట్రాక్టు ఉద్యోగులు...**

గత 30 సంవత్సరాలుగా ఉస్మానియా యూనివర్సిటీ నమ్ముకుని కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నామని ఎన్నో సంవత్సరాలు నుండి దోపిడీ చేస్తున్నారని తమకు కనీస వేతనాలు లేవని, ఎన్నో ఆశలతో తమని రెగ్యులర్ చేస్తారని ఎదురు చూసామని గత వీసీ లు గత ప్రభుత్వాలు తమల్ని మోసం చేశాయని అన్నారు కనీసం ప్రజాపాలన దిశగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తమల్ని పట్టించుకుంటుందని తమ గోడు వింటుందని, ఎన్నో ఆశలతో ఎదురు చూసామని, ఈరోజు ముఖ్యమంత్రి ఒక్క మాటైనా మాట్లాడకపోవడం తమను పూర్తిగా నిరాశకు గురి చేసిందని ఆవేదన వెళ్ళబుచ్చారు. యూనివర్సిటీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు హాస్టల్ సిబ్బంది యూనివర్సిటీకి మూల స్తంభాలుగా ఉండి పని చేస్తున్నారని తమను గుర్తించకపోవడం సిగ్గుచేటని అన్నారు.



## సీఎం దృష్టికి ఓయూలో ఉన్న 70 ఏళ్ల బస్తీల సమస్యలు

**తార్నాక అభివృద్ధికి రూ.25 కోట్ల బడ్జెట్ డిమాండ్...**

**డిప్యూటీ మేయర్, శ్రీలత శోభన్ రెడ్డి...**

సికింద్రాబాద్, డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తార్నాక డివిజన్ ప్రజల తరఫున పలు కీలక సమస్యలపై ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించి, వాటి పరిష్కారానికి సంబంధించి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో గత 70 సంవత్సరాలుగా సుమారు తొమ్మిది బస్తీల్లో వేలాది కుటుంబాలు నివసిస్తూ వస్తున్నాయని తెలిపారు. సుమారు 90 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ బస్తీలు, మౌలిక సదుపాయాల లేమి, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం, యూనివర్సిటీ యాజమాన్యం అవసరమైన సౌకర్యాలను నిలిపివేయడం వంటి కారణాల వల్ల తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ఆయా బస్తీల ప్రజలకు శాశ్వత పునరావాసం కల్పించే దిశగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనే 20 ఎకరాల భూమిని కేటాయించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని వినయపూర్వకంగా కోరారు. ఈ ప్రతిపాదన అమలుతో యూనివర్సిటీ యాజమాన్యానికి సుమారు 70 ఎకరాల భూమి స్వేచ్ఛగా లభిస్తుందని, ఇది పరస్పర ప్రయోజనకరమని తెలిపారు. అదేవిధంగా, గత ఎంపీ ఎన్నికల సందర్భంగా మణికేశ్వర్ నగర్‌లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ హామీ మేరకు ఆస్పత్రి నిర్మాణ ప్రతిపాదనను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. తార్నాక డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, పార్కులు తదితర మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.25 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని ముఖ్య మంత్రివర్యులను విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి ఈ అంశాలపై వెంటనే వైస్ ఛాన్సలర్‌తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.




## నాలాల పూడికతీతపై స్థానికులతో నిఘా

హైదరాబాద్: వరద నాలాల్లో పూడికతీత తొలగింపు పనులపై స్థానికులతో నిఘా ఉంచాలని హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ నిర్ణయించారు. వానలు మొదలయ్యే నాటికి నాలాలు శుభ్రంగా కనిపించాలని, ఏప్రిల్ నాటికి పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వరద ముంపు నివారణే లక్ష్యంగా జీహెచ్ఎంసీ ఇంజినీర్లతో ఆయన సికింద్రాబాద్‌లోని హైడ్రా కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. కుండపోత వానలతో ఉన్నట్టుండి లోతట్టు ప్రాంతాల్లో వరద నిలుస్తోందని, ముందస్తు కార్యాచరణతో ఇబ్బందులను అడ్డుకుందామని యంత్రాంగానికి పిలుపు ఇచ్చారు. సమావేశంలో హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, జీహెచ్ఎంసీ నిర్వహణ విభాగం ముఖ్య ఇంజినీరు రత్నాకర్, నాలాల విభాగం ముఖ్య ఇంజినీరు జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## కెనడియన్ ఎంబసీ పేరుతో దోచుకున్న మోసగాళ్లు

నారాయణగూడ: కెనడియన్ ఎంబసీ పేరుతో రూ.1.75 లక్షలు దోచుకున్నారని నగరానికి చెందిన దంపతులు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ షేక్‌పేట్‌కు చెందిన దంపతులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. ఆమె భర్త ఫేస్‌బుక్ మెసెంజర్‌లో కెనడాలో ఉండే ఆయన బంధువు సయ్యద్ ఖదీర్ అజీజ్ ఫొటోతో సందేశం వచ్చింది. నిజమే అనుకొని అతడితో చాటింగ్ చేశారు. ఆ వ్యక్తి పంపిన మెసేజ్‌లో ఖదీర్ ఆమె భర్త ఖాతాలోకి 10 వేల డాలర్లు జమ చేశానని, సిటీ బ్యాంక్ రశీదును కూడా పంపించాడు. మొత్తం ప్రాసెస్ అవ్వడానికి 48 గంటలు పడుతుందని పేర్కొన్నాడు. తర్వాత ఖదీర్ కెనడియన్ ఎంబసీకి వెళ్లి పాస్‌పోర్ట్ తీసుకోబోతున్నాడని మరో మెసేజ్ వచ్చింది. కొద్దిసేపటికే ట్రావెల్స్ కంపెనీ పెట్టిన కేసులో కెనడియన్ ఎంబసీ ఖాదిర్‌ను అరెస్టు చేసిందని మరో సందేశం పంపించారు. అతడు కెనడాలో ఇద్దరు బాలురకు గ్యారంటీ ఇచ్చాడని, దానితో కేసు నమోదైందని తెలిపారు. కొద్దిసేపటి తరువాత బాధితురాలికి వాట్సప్ మెసేజ్, ఫోన్‌కాల్స్ వచ్చాయి. తాను కెనడియన్ ఎంబసీ అధికారి అమర్‌జీత్ అని చెప్పి, కేసు నుంచి ఖదీర్‌ను విడుదల చేయాలంటే రూ.1.75 లక్షలు ట్రావెల్ ఏజెంట్‌కు చెల్లించాలని కోరాడు. దీనిని నమ్మిన బాధిత దంపతులు ఇచ్చిన బ్యాంకు ఖాతాలకు డబ్బు బదిలీ చేశారు. ఇంతలో, మోసగాళ్లు మళ్లీ రూ.1.20 లక్షలు భారత ఎంబసీకి చలాన్ పే చేయాలని డిమాండ్ చేయడంతో అనుమానం వచ్చిన దంపతులు, ఖదీర్ సోదరుడికి ఫోన్‌చేసి విచారించగా ఆ వీడియోలు, సందేశాలు అన్నీ మోసమని తెలిసింది.



## యార్కర్ వేస్తే.. వికెట్ పడాల్సిందే

హైదరాబాద్ : నగరంలోని కొండాపూర్‌లో బుధవారం సాయంత్రం సందడి నెలకొంది. భారత క్రికెట్ జట్టులో కీలక పాత్ర పోషిస్తున్న సిరాజ్ కొండాపూర్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో ఏర్పాటు చేసిన ఓ షాపు ప్రారంభంలో పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ తనకు ఇల్లు లాంటిదని, ఇక్కడి అభిమానులను కలవడం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుందని తెలిపారు. క్రికెట్ ప్రపంచంలో ఎవరైనా పాల్గొనవచ్చని.. ప్రతిభ ఉన్న వాళ్లు ఎక్కడైనా విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. క్రికెట్‌లో అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడం అంత సులభం కాదన్నారు. ఏదైనా ఆటలో గెలవాలంటే ఎంతో కష్టపడాలని, అయితే అది దేశంలోని 140 కోట్ల మంది ప్రజల నమ్మకం ముందు చాలా చిన్నదన్నారు. తనకి బౌన్సుల కన్నా యార్కర్ వేయడమే ఇష్టమని, వాటి ద్వారానే ఎక్కువ వికెట్లు తీశానని తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని ఆహార పదార్థాలు దొరికినా బిర్యానీ ఎప్పటికీ ప్రత్యేకమని తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన ప్రేక్షకులను క్రికెట్ పరంగా కొన్ని ప్రశ్నలు అడిగి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.





# రాజధాని నుండి గ్రామాల వరకు ఆర్టీసీనీ మరింత విస్తరిస్తాం

**మంత్రి పొన్నం ప్రభాకర్....**

**హైదరాబాద్ నగరంలో 373 కొత్త కాలని రూట్లకు ఆర్టీసీ బస్సులు ప్రారంభం...**

**రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో**

**65 ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభించిన మంత్రి ప్రొన్నం ప్రభాకర్...**

సికింద్రాబాద్, డిసెంబర్10 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజధాని నుంచి గ్రామాల వరకు ఆర్టీసీ సేవలను మరింతగా విస్తరిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యాన్ని తగ్గించడానికి ఎలక్ట్రిక్ బస్సుల విని యో గాన్ని తెలంగాణ ఆర్టీసీ మరింత విస్తృతం చేసే కార్యక్రంలో భాగంగా బుధవారం నగరంలో రాణిగంజ్ డిపో వేదికగా 65 ఎలక్ట్రిక్ బస్సులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రవాణా శాఖ తరుపున ఆర్టీసీ రాణిగంజ్ నుండి 65 బస్సులు ప్రారంభం చేసుకున్నామని తెలిపారు. ఇక నుంచి నగరంలో 373 కొత్త కాలని రూట్లకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశా రు. ఇందుకోసం గత 3 నెలలుగా కొత్త రూట్లపై సర్వే జరిగింది.దీని ద్వారా ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో దాదాపు 7 లక్ష ల మందికి అదనంగా ప్రజా రవాణా సౌకర్యం ఏర్పడిందని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజలకే కాకుండా గ్రామీణ ప్రాం తా ల్లో కూడా ఎక్కడెక్కడ అవసరమున్నాయో స్థానిక ఆర్టీసీ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఐటీ కారిడార్ లో ఐటీ ఉద్యోగులకు అవసరమైన బస్సులు నడిపించడానికి సిద్ధంగా ఉన్నామని సొంత వాహనాలు , క్యాబ్ లకు దూరంగా ఉంచడం వల్ల ట్రాఫిక్ ను తగ్గించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రాజధాని నుండి గ్రామాల వరకు ఆర్టీసీ మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని ,ఉద్యోగ నియామకాలు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. ప్రమాదాలను తగ్గించడానికి రవాణా శాఖ ఆధ్వర్యం లో ప్రత్యేక బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు. 65 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభం వల్ల నగరంలో ఆర్టీసీ మరింత విస్తృత సేవలు అందిస్తుందని ఎండీ నాగిరెడ్డి తెలిపారు .ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లో 2400 కొత్త బస్సులు వచ్చాయని తెలిపారు. ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు ప్రతి రోజు ఒక టన్ను కార్బన్ డై ఆక్సైడ్ తగ్గిస్తుందని నగరంలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం వల్ల కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. కార్య క్ర మంలో మేయర్ గద్వాల విజ య లక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి,,స్థానిక కార్పొరేటర్ సుచిత్ర , ఈడి లు ,ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.





## సాయి ఎక్సలెంట్ పాఠశాల 28వ వార్షికోత్సవం


భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 10 : గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ప్రైవేటు విద్యను అందించేందుకు సాయి ఎక్సెలెంట్ పాఠశాల కృషి చేస్తుందని ఆర్ %డ% బి సూపర్టెండెంట్ గొల్లమందల రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాల 28 వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఆదాయ సంపాదన కోసం కార్పొరేట్ పాఠశాలను నెలకొల్పుతున్న ఈ రోజుల్లో పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని రమేష్ బాబు అభినందించారు. అదేవిదంగా గత ఏడాది విద్యా సంవత్సరంలో సాయి ఎక్సలెంట్ పాఠశాలలో 10 నవోదయ సీట్లు, 70 గురుకుల సీట్లు సాధించడం కూడా చాలా సంతోషమన్నారు. పాఠశాల విద్యార్థులు ఇంకా ముమ్ముందు మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. అనంతరం ప్రిన్సిపల్ శారదా దేవి మాట్లాడుతూ పల్లెలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సదుద్దేశంతో 2026 -2027 విద్యా సంవత్సరానికి ముందుకు అడుగులు వేసేదానిలో భాగంగా డిజిటల్ క్లాసులను కార్పొరేట్ లీడ్ అనే సంస్థ తో ఒప్పందం చేసుకొని నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శారదాదేవి, ప్రైవేట్ పాఠశాలల కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ బండి లక్ష్మణ్ మరియు ఖమ్మం భవిష్య కళాశాల కరస్పాండెంట్ రామ్ రెడ్డి, డైరెక్టర్ బండి శ్రీలత, ప్రిన్సిపాల్ లత, లీడ్ మోటివేషన్ స్పీకర్ కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు హుస్సేన్, శివకుమారి, కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు అనిత, అశోక్, నభీన, దుర్గ భవాని, సత్యవతి, రమేష్, విజయ, ఉదయభాను, పావని, సరిత, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, పద్మ, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, నవ్య, శిరీష, రిచిత, గంగయ్య, అరుణ, ప్రవళిక, రమాదేవి, శాంతమ్మ, భాస్కర్ పాల్గొన్నారు.



## మొదటి విడత పోలింగ్‌కు కట్టు దిట్టమైన భద్రత

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 10 : గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరుగు మండలాలలో ఎన్నికలు పురస్కరించుకొని బందోబస్త్ కు వచ్చిన పోలీస్ సిబ్బందికి ఆయా పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలింగ్ జరుగు సమయంలో, ఓట్ల లెక్కింపు సమయం లో పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యలు,తీసుకోవాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం లో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల సమయంలో రూట్ మొబైల్ పోలీస్ అధి కారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ,పోలింగ్ కేంద్రాలు,ఇతర ప్రాంతాల్లో గుంపు లుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధి కారులను సమచారం అందించాలన్నారు. ఎస్పీ వెంట పోలీస్ అధికారులు,సిబ్బంది ఉన్నారు.



## ఏరియాలో సోషల్ సెక్యూరిటీ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 10: సింగరేణి సంస్థ- కొత్తగూడెం ఏరియా పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమార్థం కొత్తగూడెంలోని పర్సనల్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ కమీషనర్ అధ్యక్షతన ప్రయాస్ (ప్రంటు రిసోలేషన్ ఫర్ అసోడు అకేష్ టు సోషల్ సెక్యూరిటీ కార్యక్రమం చిరంజీవి అసిస్టెంట్ కమిషనర్ సిఎంపిఎఫ్ కొత్తగూడెం రీజియన్ వారు కొత్తగూడెం ఏరియాలో పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు సీఎంపిఎఫ్ క్లెయిమ్ సెటిల్మెంట్ చేసే సంబంధిత సిబ్బందితో ప్రాయాస్ అనే కార్యక్రమం పై మీటింగ్ నిర్వహించి సి-కేర్ పోర్టల్ ద్వారా క్లైమ్ సెటిల్మెంట్ కు సంబంధించి వివిధ విషయాలను క్షుణ్ణంగా చర్చించి సీఎంపిఎఫ్ క్లెయిమ్స్ సెటిల్మెంట్ కొరకు సి-కేర్ పోర్టల్ లో సంబంధిత సింగరేణి సిబ్బంది అప్లోడ్ చేస్తున్నప్పుడు ఉత్పన్నమవుతున్న సమస్యలను ఈ కార్యక్రమంలో నివృత్తి చేయడం జరిగింది.

ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ ప్రాయాస్ మీటింగ్ రెగ్యులర్ గా సింగరేణి పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు సంబంధిత సీఎంపిఎఫ్ సెటిల్మెంట్ చేసే సిబ్బందితో క్లెయిమ్స్ సెటిల్మెంట్ లను త్వరితగతిన పూర్తిచేయడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో భాగంగా బుధవారం న నిర్వహించడం జరిగిందని తెలియజేశారు అలాగే సీఎంపిఎఫ్ క్లెయిమ్ త్వరితగతిన సీ-కేర్ పోర్టల్ ద్వారా జీరో పెండెన్సీ తో సిఎంపీఎఫ్ క్లెయిమ్స్ ను సెటిల్మెంట్ చేస్తున్న కొత్తగూడెం ఏరియా మేనేజ్మెంట్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అసిస్టెంట్ కమిషనర్ సీఎంపిఎఫ్ ఆఫీస్, సీఎంపిఎఫ్ ఆఫీస్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సీనియర్ పిఓ మజ్జి మురళి అలాగే ఇతర సీఎంపిఎఫ్ సెటిల్మెంట్ సంబంధిత పర్సనల్ డిపార్ట్మెంట్ విభాగాల అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాయితీ నిస్వార్థ సేవకు పట్టం కట్టండి

### మాలపల్లి సర్పంచ్ అభ్యర్థిగా వెన్న స్వర్ణలత రాజు

### అభివృద్ధి 24 గంటలు అందుబాటు నిత్యం ప్రజా సేవలో

హుస్నాబాద్ ప్రతినిధి (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 10 : సిద్దిపేట జిల్లా మాలపల్లె సర్పంచ్ అభ్యర్థిగా వెన్న స్వర్ణలత రాజు, పోటీ చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మంత్రి పొన్న ప్రభాకర్ ఆశీస్సులతో బలమైన అభ్యర్థిగా మంచి చేసే అభ్యర్థి నిస్వార్థ సేవాపరురాలుగా మంచి పేరుంది గ్రామంలో ఏ ఆపద వచ్చినా ముందును నడిపిస్తారని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. చాలా సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులుగా ఉన్నారని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో తోడ్పాటు అందించారని. గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడు క్రీడల భవనం ఏర్పాటు మాలపల్లి గ్రామంలో ప్రతి వాడలో సీసీ రోడ్డు గ్రామపంచాయతీకి పక్కా భవనం ఇందిరమ్మ ఇండ్లు ఊరిలో మంచినీటి కోసం ఇబ్బంది పడకూడదని బావిని మూడు మీటర్లను సామర్థ్యం



పెంచి తవ్వించడం జరిగింది అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటి విడతగా 9 ఇందిరమ్మలను కట్టించడం జరిగింది. రెండో విడతగా 16 ఇందిరమ్మ సాంక్షన్ చేయించి వారి విధేయతను ప్రజల్లో చాటి చెప్పడం జరిగింది. ప్రజల సౌకర్యార్థం మాలపల్లి గ్రామంలో యువత కోసం ఓపెన్ జిమ్ నిర్మాణం ఐదు లక్షల వ్యయంతో అంతేకాకుండా మూడు లక్షల వ్యయంతో భావి నిర్మాణం చేయించడం జరిగింది పది లక్షల విలువైన సిసి రోడ్లను నిర్మించడం జరిగింది. అంతేకాకుండా వెన్న స్వర్ణలతను సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో సర్పంచిగా గెలిస్తే మహిళల కోసం మహిళా భవనం నిర్మించాలని దానికోసం తాను కృషి చేస్తానని వెన్న స్వర్ణలత తెలిపారు అంతేకాకుండా మాలపల్లి గ్రామంలో కళ్యాణమండపం ఏర్పాటు చేస్తామని మరియు మంత్రి సహకారంతో బస్టాండ్ మినీ షెల్టర్ ను ఏర్పాటు చేస్తామని యువత కోసం స్పోర్ట్స్ బిల్డింగ్ ఏర్పాటు చేస్తామని యువత చదువుకోవడానికి గ్రంథాలయం ఏర్పాటు మంత్రి సహకారంతో చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని అంతేకాకుండా గ్రామ నాలుగు దిక్కుల సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని మరియు గ్రామంలో అర్హులైన వారందరికీ వికలాంగుల పింఛన్లు వితంతు పింఛన్లు వృద్ధాప్య పింఛన్లు ఇప్పించడంలో ముందుంటామని మరియు అంగన్వాడీ భవనం ఏర్పాటు చేయడం కు తాము కృషి చేస్తామని క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని సర్పంచ్ అభ్యర్థి వెన్న స్వర్ణలత రాజు తెలిపారు అంతేకాకుండా సర్పంచిగా తనకు వచ్చే జీతంతో స్కూల్లోనే పిల్లలకు 30% వారికి కావాల్సిన పుస్తకాలను అందించడానికి ప్రతినెలా వెచ్చిస్తామని తెలియజేశారు ప్రజలందరూ తమను గుర్తించి బ్యాట్ గుర్తు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధి పథంలో మాల పల్లె గ్రామాన్ని తీసుకువెళ్లేందుకు తోడ్పాటున



## కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్న దుప్పల్లి ఆశప్ప

మక్తల్ డిసెంబర్ 10 వైస్ టుడే ప్రతినిధి: వడ్వాట్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న దుప్పల్లి ఆశప్ప ప్రచారం జోరుగా సాగుతోంది. గ్రామంలోని దాదాపు అన్ని పార్టీల నేతలు ఆశప్ప మద్దతుగా ప్రచారం లో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్నారు. గ్రామంలో అందరూ తనకు అండగా నిలుస్తున్నారని, తనను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇస్తున్నారు. ప్రచారంలో ఆశప్పతోపాటు అన్ని పార్టీల నేతలు శంకరోళ్ల రవికుమార్, మాజీ సర్పంచ్ నర్సింహులు, సమద్, బసంత్ రెడ్డి, తాయప్ప, అశోక్ , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## గౌరవెల్లి సర్పంచ్ బరిలో కాంగ్రెస్ బలపరిచిన పాంద్రాల దాము

### ఆశీర్వదించి గెలిపిస్తే ఊరిని అభివృద్ధి చేసి చూపిస్తా

### నిజాయితీకి నిస్వార్థ సేవకు పట్టం కట్టండి

వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 10 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పాంద్రాల దాము పోటీచేస్తున్నారు.ఈ సందర్భంగా పాంద్రాల దాము మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గౌరవెల్లి గ్రామసర్పంచ్ బరిలో నిల్చున్నానని తెలిపారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం సైడ్ డ్రైనేజీ గత బిఆర్ఎస్ పాలలో అధ్వానంగా ఉన్నాయన్నారు. స్థానిక మంత్రి ఆశీస్సులతో గ్రామంలో మురికి కాలువలు సిసి రోడ్లు స్ట్రీట్ లైట్లు పూర్తిచేస్తానని అన్నారు. ముఖ్యంగా గౌరవెల్లి ప్రాజెక్టు పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అందులో స్థానిక గ్రామ వాసులకి యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానన్నారు.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వివిధ పెన్షండ్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తానన్నారు.కొత్త కాలనీలైన వాటికి గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు బత్తులగడ్డ రోడ్డు,హాస్పిటల్ కొరకు కృషి చేస్తానన్నారు.అందరి సహకారముతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. యువకుడినైనా నేను మంత్రి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగిస్తానని గౌరవెల్లి సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు.

## జనగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎగ్గడిఐలయ్య

### ఉంగరం గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కృషి చేస్తా

### నిస్వార్థ సేవకు నిజాయితీకి పట్టం కట్టండి



హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 10 : సిద్దిపేట జిల్లా జనగామ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎగిడి ఐలయ్య పోటీ చేసినారు ఐలయ్యకు గ్రామంలోని ప్రతి సమస్యపై అవగాహన ఉంది నిజాయితీపరుడు నిస్వార్థ సేవకుడు గత 20 సంవత్సరాలుగా గ్రామ ప్రజల కోసం నిత్యం పరిసపించేవాడు గ్రామ అభివృద్ధి చెందాలని ప్రతిక్షణం కోరుకునే వ్యక్తి గ్రామం నుంచి రెండు పర్యాయాలు సింగిల్ విండో డైరెక్టర్ గా రైతులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. అంతేకాకుండా పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది సిసి రోడ్ల నిర్మాణం సైడ్ డ్రైనేజ్ మరియు నిరుపేదలకు రేషన్ కార్డులు ఇద్దరమ్మాయిలు వడ్డెర కాలనీ నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో కరెంట్ పోల్స్ నీటి సౌకర్యం అంతేకాకుండా గ్రామంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి సహకారంతో చేపట్టడం జరిగింది ఉంగర గుర్తుపై ఓటు వేసి జనగామ సర్పంచిగా ఐలయ్యను గెలిపిస్తే మంత్రి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జనగామ గ్రామాన్ని రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దరంలో మరింత ముందు ఉంటానని కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఐలయ్య తెలిపారు గ్రామ ప్రజలు ఈ ఒక్కసారి నమ్మి మంచి చేస్తారని ఉద్దేశం ఉంటే ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఓటు వేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఏ సమయంలోనైనా తన ఇంటి తలుపులు ఇంటికిప్రతి ఒక్కరింటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకొని మీ కన్నబిడ్డ లాగా పరిష్కారాలు చూపిస్తానని ఈ ఒక్కసారి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలంటున్న రవీందర్

మక్తల్ డిసెంబర్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: వడ్వాట్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రవీందర్ ప్రచారం జోరుగా సాగుతోంది. గ్రామంలోని అన్ని వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గతంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉందని, గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అంటున్నారు. ఇటు 8 వ వార్డు అభ్యర్థి గా బ్యాగరి వెంకటేష్.. గ్యాస్ పొయ్యి గుర్తుపై పోటీ చేస్తున్నారు. 17వ తేదీన పోలింగ్ లో సర్పంచ్ కు బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) డిసెంబర్ 10: దుమ్ముగూడెం మండలంలోని బొజ్జి గుప్ప గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించి పాఠశాల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల నేర్పును సమగ్రంగా పరిశీలించారు. పర్యటనలో కలెక్టర్ తరగతి గదులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా స్థాయి, హాజరు, పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కిషన్ షెడ్ ఆవరణలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించి వాటి పరిరక్షణ సంరక్షణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు స్వయంగా నిర్వహిస్తున్న ఈ చర్య పర్యావరణ పరిరక్షణలో భాగంగా చిన్నారుల్లో మంచి అలవాట్లను పెంపొందిస్తుందన్నారు. పాఠశాల ప్రాంగణంలోని పచ్చదనం, పర్యావరణ శుభ్రత పట్ల ఉపాధ్యాయులు చూపుతున్న శ్రద్ధను ఆయన అభినందించారు.అలాగే కలెక్టర్ విద్యార్థుల రీడింగ్ రైటింగ్ స్కిల్స్‌ను ప్రత్యేకంగా పరీక్షించి, వారు చదివే స్థాయి, అక్షరాల గుర్తింపు, వాక్య నిర్మాణం వంటి అంశాల్లో వారి సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు పఠనంలో మరింత నైపుణ్యం సాధించేలా తరగతి గదుల్లో రోజువారీ రీడింగ్



యాక్టివిటీలను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు రాయడం%-%చదవడం నైపుణ్యాలతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకునేలా పాఠశాలలో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. క్రీడలు ఆటలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి అత్యంత కీలకం అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించే భాగంగా వారికి నోట్‌బుక్స్, పెన్నులను అందజేసి, క్రమం తప్పకుండా చదువులో ముందుకు సాగాలని ప్రోత్సాహించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన ఆయన, ప్రతిరోజూ పాఠశాలకు హాజరై పాఠాలు నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ బుజ్జి గొప్ప గ్రామంలో గత సంవత్సరం ఏరు ఫెస్టివల్ లో భాగంగా చేపట్టిన విధంగానే గిరిజన సాంప్రదాయాలు ఆదివాసీల ఆవాసాలు, ఆహార అలవాట్లను బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాట్లు చేయాలని దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు వసంతరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేయాలి : టీఎంఈయూ



హుజురాబాద్, డిసెంబర్ 10 (వాయిస్ టుడే): వైద్య విధాన పరిషత్ (వీవీపీ)ను తక్షణమే రద్దు చేసి, దాని స్థానంలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎంఈయూ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అంతేకాదు.. వీవీపీ ఉద్యోగులందరికీ ట్రెజరీ (010 హెడ్) ద్వారా వేతనాలను చెల్లించాలని యూనియన్ కోరింది. యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి ఉద్యోగులు సామూహికంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించి వినతి పత్రాన్ని సూపరిండెంట్ నారాయణరెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి మాట్లాడుతూ.. 1986లో ఏర్పాటైన వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించకపోవడం, వేతన సవరణ సంఘానికి (పీఆర్సీ) వినతులు సమర్పించే అవకాశం లేకపోవడం, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించకపోవడం వంటి కారణాల వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌ను ఏర్పాటు చేశారని, అదే విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. తమ డిమాండ్లను అధికారులకు తెలియజేయడానికి దశలవారీగా చేపట్టిన ఆందోళనలో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైద్యశాలల ఉద్యోగులు ఈ రోజు సామూహికంగా సంతకాలను సేకరించి అధికారులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సులోచన, సునీత, శోభ, జమున, జ్యోతి, స్నేహ, సుజాత, మమత,శాంతి కల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

### ఎంఈఓ కి వినతి పత్రం అందజేసిన టి పి టి ఎల్ ఏ అధ్యక్షులు

జమ్మికుంట, డిసెంబర్10 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్, మారబోయిన అంజిబాబు జమ్మికుంట మండల విద్యాధికారినీ హేమలతకి వినతిపత్రం అందజేశారు. కొద్దిపాటి జీతంతో పని చేస్తున్నప్పటికీ టీచర్స్ కి 8 గంటల పని కంటే ఎక్కువ చెపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలల్లో ఉద్యోగ భద్రత లేకుండా ఏ సమయంలోనైనా తొలగించే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పిఫ్, ఈఎస్ఐ బెనిఫిట్ అందరికి లేదని, సాధారణ సెలవులు కల్పించాలని, ప్రభుత్వ సెలవు దినాలలో అదనంగా పని చేసినట్లయితే జీతం యాజమాన్యం చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయురాలకు ప్రతి పాఠశాలలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళ టీచర్స్ కి కనీసం క్లాస్ లో కూర్చోకుండా చేస్తున్నారని, వరుసగా 9 గంటలు కూర్చోకుండా ఇబ్బందులకు గురిచేస్తురాని, నిబంధనల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఈఓని కోరారు.



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొన్న గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేష్ ఖన్నా

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 10: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ను తెలంగాణ రాష్ట ప్రభుత్వం దేశం గర్వించే రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయం తెలంగాణ గంగంపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట ప్రభుత్వం ఆహ్వానం మేరకు హాజరైన అయన కార్యక్రమం లో మాట్లాడుతూ రైసింగ్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడుతాయంటూ, రాష్ట్రం సమగ్ర అభివృద్ధిలో భాగంగా యువతను శక్తివంతంగా తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని యువ సాధికారతతో కూడిన అంశంలో యువతకు పలు ప్రాధాన్యతలు జోడించిందని వీటిని తెలంగాణ గంగపుత్ర యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## భయపెట్టి నేరాంగీకారం చేయించడం నేరం

హుజూర్ నగర్ డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): భయపెట్టి బెదిరించి నేరాన్ని అంగీకరింపజేయడం చట్ట ప్రకారం నేరమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తెలిపారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని గ్రీన్ ఉడ్ పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 32 వరకు పౌరులకు ప్రాథమిక హక్కులు లభించాయని వాటికి విఘాతం కలిగించటం శిక్షార్హమన్నారు. జాతి మత లింగ వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు రాజ్యాంగ ద్వారా కల్పించబడ్డాయన్నారు. పౌరులకు లభించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లయితే ఆర్టికల్ 226 ద్వారా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని, ఆర్టికల్ 32 ద్వారా భారత దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన న్యాయం పొందవచ్చును అన్నారు. 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలందరికీ నిర్బంధ విద్య రాజ్యాంగం ద్వారా లభించిందని అలాగే చట్టం ముందు అందరూ సమానులే అని చట్టం ఏ ఒక్కరికి చట్టం కాదని రాజ్యాంగం ద్వారా స్పష్ట పరచడమైనది అన్నారు. పౌరులందరికీ స్వేచ్ఛ సమాన హక్కులు ప్రసాదింప చేయబడినప్పటికీ సహేతుకమైన కారణాల చేత కొన్ని సందర్భాలలో ఆంక్షలు విధించడం కూడా జరుగుతుందని అది రాజ్యాంగం ద్వారా సమర్ధనీయమేనన్నారు. పౌరులందరికీ సమాన హక్కులు కల్పించినప్పటికీ మహిళల, బాలికల హక్కుల పరిరక్షణ కొరకు వారికి కొన్ని ప్రత్యేక చట్టాలు చేయబడ్డాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు సైదులు, ఏజీపీ సురేష్ కుమార్, న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు బాలకృష్ణ, నారాయణరెడ్డి, సైదా హుస్సేన్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, ఉదారి యాదగిరి, బుడిగ నరేష్, సంధ్యారాణి, పిన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, చైర్మన్ లూర్తు మర్రెడ్డి, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, కోర్టు సూపరింటెండెంట్ సైదా నాయక్, మండల న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏపీపీ రాత పరీక్షను వాయిదా వేయాలి : ముక్కెర రాజు



జమ్మికుంట, డిసెంబర్ 10 (వాయిస్ టుడే): పంచాయతీ ఎన్నికల రోజే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) రాత పరీక్ష వున్నందున ఆ పరీక్ష ను వాయిదా వేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పై కారణంగా వేలాది మంది గ్రామీణ ప్రాంత అడ్వకేట్లు అయితే ఓటుకు లేదంటే ఏపీపీ రాత పరీక్షలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. అదే రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాత పరీక్షలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. ఏపీపీ రాత పరీక్షా కేంద్రాలను కేవలం హైదరాబాద్ లోనే నిర్వహిస్తుండటంతో వేలాది మంది గ్రామీణ ప్రాంతాల న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని, ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన (ఆర్టికల్ 326) రాజ్యాంగపు హక్కు అంతే కాకుండా ప్రాథమిక హక్కు అయినటువంటి భావ ప్రకటనా స్వేచ్ఛలో( 19(1)(a)) భాగంగా అంతర్లీనంగా ఇమిడి వుందని ఆయన వివరించారు. కావున న్యాయం కోసం పోరాడే న్యాయవాదుల సమస్య పట్ల వెంటనే స్పందించి రాత పరీక్షను వాయిదా వేసి న్యాయవాదులు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు పునరాలోచన చేయాలని ముక్కెర రాజు కోరారు.

## భద్రాచలం చేరుకున్న సాధు మహాత్ములు

భద్రాచలం: గోదావరి నది పరిక్రమణ పేరిట ఇటీవల సాధువులు, పీఠాధిపతులు యోగులు గోదావరి జన్మ స్థానమైన మహారాష్ట్రలోని నాసిక్ నుంచి యాత్ర ప్రారంభించారు. వీరు ఇప్పటికే బాసరను దర్శించుకుని బుధవారం రాత్రి భద్రాచలం చేరుకుని రామయ్యను దర్శించుకున్నారు. ఈఓ దామోదర్‌రావు, ఏఈఓ శ్రావణ్‌కుమార్, పీఆర్వో సాయిబాబా సాదర స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలోని ధ్రువమూర్తులతో పాటు అనుబంధంగా ఉన్న ఆంజనేయుణ్ని, లక్ష్మీతాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానాచార్యులు స్థలసాయి, ప్రధానార్చకులు సీతారామానుజాచార్యులు, రామాయణ పారాయణదారు కృష్ణమాచార్యులు ఈ క్షేత్ర విశిష్టతను వివరించి ఆశీర్వచనం అందించారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం



హుజూర్ నగర్ డిసెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన తిలక్ నగర్ కాలనీ వాసులు హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని తిలక్ నగర్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న పేద విద్యార్థినికి చదువుల నిమిత్తం ఆర్థిక సాయం రూ.5,000 వేలను విద్యార్థిని తల్లి కుడితెట్టి కమలకి అందించడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ మాట్లాడుతూ అన్ని దానాలోకల్లా విద్యా దానం చాలా గొప్పదని, చదువు ఉంటేనే ప్రతి వ్యక్తి మేధావిగా ఎదుగుతారని, సమాజంలో పేద కుటుంబంలో ఉన్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరు కూడా చేతనైన సహాయం చేసి వారు చదువుకునేలా ప్రోత్సహించాలని, ఒక్క చదువే సమాజానికి వెలుగునిస్తుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువుతోనే దేశం గర్వించే విధంగా మేధావి అయ్యాడని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చేతనైన సహాయం సమాజంలో చేయాలనే మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర నాయకులు కోలపుడి దయాకర్, సీఎస్ఐ చర్చి పాస్టర్ సర్జన్, అంగన్వాడి టీచర్ రేణుక, తిలక్నగర్ పెద్ద మాలలు, కుడితొట్టి ఇర్మియ, కోల్లపూడి ఏసురత్నం, మామిడి ఇమ్మానుయేలు, కమిటీ సభ్యులు కోలపుడి డేవిడ్, మాద ఏసు, మామిడి వసంత్, కోలపుడి కాంతయ్య, జాన్ వెస్లీ, దగ్గుపాటి సతీష్, వనపట్ల బాలస్వామి, కోల్లపూడి సాగర్, శివనేని అబ్రహం, కుడితిట్టి సుధీర్, మామిడి ఇశ్రాయేలు, మామిడి కోటేశ్వరరావు, చింతమల్ల ప్రసాద్, కోలపూడి సతీష్, కుడితొట్టి మధు, కోల్లపూడి దినేష్, భారతం జయరాజ్, మామిడి నవీన్, కోలపూడి రాజశేఖర్, కుడుతొట్టి ఏసు, మామిడి సామెల్, తిరుపతిరావు, మామిడి డేవిడ్, గోలి రాజు, విక్రమ్, నిఖిల్, సన్నీ, పేతురు, అశోక్, ఇసాక్, సైదులు, సుధాకర్, సందీప్, కోలపుడి పద్మ, రాగి విజయ రాణి, మామిడి నేలమ్మ, కోల్లపూడి జ్ఞానమ్మ, కోలపూడి బాయమ్మ, మామిడి కాంతమ్మ, కోలపుడి మరియమ్మ, కుడితొట్టి భాగ్యమ్మ, సాధనాల నిర్మల, మాద రాణి, దగ్గుపాటి జ్యోతి, కోల్లపూడి సౌజన్య, కోల్లపూడి సుజాత, కోలపూడి శ్రీవిద్య, కుడితిట్టి కమల, నూకతొట్టి సుజయ్ కుమారి, కోలపూడి శ్రీలత, వినోద, శిరోమణి, మాణిక్యమ్మ, విజయ్ కుమారి, కాంతమ్మ, మేరమ్మ, పుష్ప, మేరమ్మ, సుగుణ, రత్తమ్మ, మేరీ, సుజాత, సరోజనమ్మ, మంగమ్మ, అంతటి నరసమ్మ, పాల్గొన్నారు.

## అక్కన్నపేట సర్పంచ్ అభ్యర్థిగా దాసరి కృష్ణ

### నిజాయితీపరుడు నిస్వార్థపరుడు అధిక మెజార్టీతో గెలిపించండి

### అభివృద్ధికి పట్టం కట్టండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించండి



హుస్నాబాద్ (ప్రతినిధి వాయిస్ టుడే) డిసెంబర్ 10 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట గ్రామ సర్పంచ్ గా దాసరి కృష్ణ పోటీ చేయుచున్నారు నిస్వార్థపరుడు నిజాయితీపరుడు నమ్మిన ధర్మం కోసం దేశం కోసం అనునిత్యం పోరాడే వాడు ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాల్లో తోడుంటూ ప్రజల బాధలు తెలిసిన వ్యక్తి కృష్ణ తన నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా తోడుంటూ నేనున్నాను అంటూ ముందుండేవాడు దాసరి కృష్ణ ఇలాంటి అభ్యర్థిని గెలిపించినట్లయితే గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో తన వంతు ప్రయత్నం చేస్తానని ఘంటాపదంగా చెబుతున్నాడు అయితే ఉంగరం గుర్తుకు ఓటు వేసి దాసరి కృష్ణను సర్పంచ్ గా గెలిపించాలని గెలిపిస్తే అక్కరపేట గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తానని మరియు ప్రభుత్వ పశువుల దావకాలను గ్రామానికి తీసుకొస్తారని గ్రామంలో మిగిలిన సిసి రోడ్లు సైడ్ కాలువలు మరియు గ్రామానికి లైటింగ్ సిస్టం అంతేకాకుండా గ్రామంలో విద్యా వైద్య వ్యవసాయం ఉపాధి రంగాల్లో మార్పులు తీసుకొస్తానని చెప్తున్నాడు అక్కన్నపేట గ్రామం గత 15 సంవత్సరాల నుండి వెనుకబడిందని ఒక అవకాశమిస్తే తానేంటో తాను చేసే అభివృద్ధి చూపిస్తానని తెలిపారు అంతేకాకుండా 24 గంటలు అందుబాటులో ఉంటానని ప్రజాసేవలో ముందు ఉంటానని ప్రజలు ఏ ఆపద వచ్చినా ఏ సమయంలో అయినా తన ఇంటి తలుపులు కట్టవచ్చని తెలియజేశారు ప్రజలందరికీ జవాబుదారుగా ఉంటానని ప్రశ్నించే గొంతుకలను కాపాడుకోవాలని కాబట్టి ఉంగరం గుర్తుపై ఓటు వేసి తను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని తాను ఇంతకుముందు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి జిల్లా స్థాయి అవార్డులను కూడా పొందాలని ఈ ఒక్కసారి అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో తన వంతు పోషిస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి దాసరి కృష్ణ తెలియజేశారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావుపాటిల్ జోరుగా ఎన్నికల ప్రచారం

ఝరాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్09: ఝరాసంగం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేసింది. అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డమీద లక్ష్మమ్మ చంద్రయ్య ప్రజలను ఆశీర్వదించి, తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు రుద్రప్ప పాటిల్, స్థానిక ఫక్రుద్దీన్. ఎండి ఇస్మాయిల్. మోహన్. చరణ్ సింగ్. జహీర్. ఎండి సబిల్. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాణాపురంలో గర్జించిన కాంగ్రెస్ ప్రచారం

### సర్పంచ్ అభ్యర్థి తేజావత్ సంధ్యకు భారీ ప్రజాదరణ

ముదిగొండ మండలం డిసెంబర్ 10 వాయిస్ టుడే : ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి తేజవత్ సంధ్య తరపున కాంగ్రెస్ పార్టీ ప్రచారం బుధవారం జోరుగా సాగింది. ఈ ప్రచార కార్యక్రమానికి తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ముఖ్య అతిథులుగా హాజరై గ్రామాన్ని సందర్శించారు.గ్రామస్తుల నుండి ఉత్సాహవంతమైన స్వాగతం నిర్వహించారు ప్రచార కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నాయకులను ఆహ్వానించారు. గ్రామ ప్రజలను పలకరిస్తూ మల్లు నందిని మాట్లాడుతూ,“గత కొన్నేళ్లలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేరువై వారి అసలు సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారం చూపుతున్న ఏకైక పార్టీ. బాణాపురం అభివృద్ధి కోసం తేజవత్ సంధ్యకి మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాను” అని తెలిపారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ,గ్రామాభివృద్ధి మా ధ్యేయం గ్రామంలో ప్రాథమిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల విస్తరణ, రైతులకు సహాయం వంటి అంశాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తుందని గుర్తు చేశారు.సర్పంచ్ అభ్యర్థి తేజవత్ సంధ్య మాట్లాడుతూ,“గ్రామాభివృద్ధి కోసం నేను కట్టుబడి పనిచేస్తానని. కత్తెర గుర్తుకు ఓటు వేయాలని మీ అందరినీ వినయపూర్వకంగా కోరుతున్నాను” అని సమావేశంలో ప్రజలకు అపీలిచేశారు.బాణాపురం గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకువెళ్తానని. పారదర్శక పాలన, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు నా ముఖ్య లక్ష్యాలు” అని పేర్కొన్నారు. అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్థులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంధ్యకు తమ మద్దతు ప్రకటించారు.

## అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ గద్దెల పరిసరాల్లో క్లిన్ & గ్రీన్ కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 10 : అమ్మవారి పేట సమ్మక్క సరళమ్మ గద్దెల ప్రాంతం లో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం క్లీన్ అండ్ గ్రీన్, అభివృద్ధి పనులను చేయడం జరిగింది.కార్యక్రమం లో మొదట కార్పొరేటర్ జలగం అనిత అమ్మవార్ల కు కొబ్బరికాయ కొట్టి కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కోడూరు బిక్షపతి స్థానిక కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ రావు అలాగే డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి చైర్మన్ కోడూరు బిక్షపతి ఆర్గనైజర్ దాసి రామ్ దేవ్ కోశాధికారి బైరి నాగరాజు బైరి హరినాథ్ ప్రచార కార్యదర్శి అవును రామ్మూర్తి ప్రజాపతి కుమార్ బాయికడి స్వామి, ఆవు నూరి నాగరాజు ఆలయ పూజారి శ్యామ్, రవి, శీను మొదలగునవారు పాల్గొన్నారు